# తానా పత్రిక

## Telugu Association of North America

❖ Volume - 32 ❖ Issue - 1 ❖ March 2025






With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

Volume-32 Issue-1
March 2025

*

*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy**
(India)
kathanaveen@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**
703-371-5029; evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709; lachowdary@yahoo.com

*Secretary*
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; vkasukurthi@gmail.com

*Treasurer*
**Bharath Maddineni**
(678) 772-1681; bmaddine@gmail.com

*Joint Secretary*
**Venkat Koganti**
(848) 203-2118; venkatkoganti@yahoo.com

*Joint Treasurer*
**Sunil Pantra**
(248) 469-2349; pantrasunil@gmail.com

*Community Services Coordinator*
**Lokesh Konidala**
(469) 585-9064; K.lokesh@outlook.com

*Cultural Services Coordinator*
**Dr. Uma Aramandla Katiki**
630 776 9394; umakatiki2@gmail.com

*Women Services Coordinator*
**Sohini Ayinala**
678-361-7574; sayinala@gmail.com

*International Coordinator*
**Tagore Mallineni**
314 435 5584; tagore.mallineni@gmail.com

*Sports Coordinator*
**Nagamalleswara Panchumarthy**
6037241437; npanchumarthi@gmail.com

*Councilor-at-large*
**Sateesh Kommana**
214-554-2355; sateesh@gmail.com

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
(404) 290-2076; srinikodali@hotmail.com

*Chairman, Foundation*
**Sasikanth Vallepalli**
(508)329-2217; kant2@outlook.com

*Regional Coordinators*
**Rajesh Yarlagadda**
Appalachian
**Sateesh Chinta**
Capital
**Paramesh Devineni**
DFW
**Venkateswara Rao Singu**
Mid-Atlantic
**Sriharsha Garikapati**
Midwest
**Krishnaprasad Sompally**
New England
**Ramakrishna Vasireddy**
New Jersey
**Deepika Sammeta**
New York
**Neelima Manne**
North
**Sriman N Yarlagadda**
North Central
**Suresh Patibandla**
North West
**Venkat Adusumilli**
Northern California
**Sivalingaprasad Chava**
Ohio Valley
**Sekhar Kolla**
Rocky Mountains
**Imesh Chandra Gutta**
South Central
**Madhukara B. Yarlagadda**
South East
**Sumanth Pusuluri**
South West
**Hemakumar Gotti**
Southern California





**24వ తానా మహాసభల సర్వసభ్య కమిటీ సమావేశం**
18







**తానా మిడ్ అట్లాంటిక్ మహిళా దినోత్సవం వేడుకలు**
24

**పదో తరగతి విద్యార్థులకు తానా ఎగ్జామ్ కిట్ల పంపిణీ**
26







**సంగీతస్రష్టకి స్వర నివాళి**
28

వంశీ
పొలమారిన జ్ఞాపకాలు





**రాజుల ఆడోళ్ల హోటేలు**
36


## ఇంకా...


Editorial ... 05
TANA President's Message ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
రైతు కోసం తానా ... 12
TANA Foundation Donation Form ... 14
డిట్రాయిట్‌లో తానా పండుగకు సన్నాహాలు ... 20
తానా మహాసభలు - మీ వ్యాపార ప్రకటనకు అవకాశం ... 22
కథ: మా ఊరు పోయింది - దేవులపల్లి కృష్ణశాస్త్రి ... 30
తానా-మంచి పుస్తకం పిల్లల బొమ్మల పుస్తకం పోటీ ప్రకటన ... 43
కథ: నల్ల మెగం - వివేక్ లంకమల ... 44
కవిత: విషాద సాక్షాత్కారం - అలిశెట్టి ప్రభాకర్ ... 52
జ్ఞాపకాలు: ఏయ్! ఎవరది? - ఎ. జగన్నాథ శర్మ ... 54
తానా నవలల పోటీ 2025 ప్రకటన ... 56
సినిమా: భారీ దర్శకులు - భారీ బడ్జెట్లు - జలపతి & శ్రీ అట్లూరి ... 57



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ విశ్వావసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు. మార్చి 30వ తేదీ ఉగాది. ఈ కొత్త తెలుగు సంవత్సరాది మీ జీవితాల్లో సుఖసంతోషాలతో మరిన్ని వెలుగులు చిందించాలని ఆశిస్తున్నాము.

మార్చి తొమ్మిదవ తేదీ తెలుగు సాహిత్య, సంగీతప్రియులకి ఎంతో విచారకరమైన రోజు. అన్నమయ్య అనుంగు శిష్యులు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ అకాల మరణం తెలుగువారికి తీరని లోటు. అన్నమయ్య కీర్తనలకి పర్యాయపదంగా బాలకృష్ణప్రసాద్ తెలుగువారికి, ముఖ్యంగా సంగీతప్రియులకి చేరువయ్యారు.

అన్నమయ్య కీర్తనల్లో ప్రతీ అక్షరం స్వరశుద్ధంగా పలుకుతూ పాడటం బాలకృష్ణప్రసాద్ వారి ప్రత్యేకత. అన్నమయ్య కీర్తనలకి రాగాలు ఉన్నాయి కానీ, స్వరాలు లేవు. బాలకృష్ణప్రసాద్ ఎన్నో అన్నమయ్య కీర్తనలకి స్వరాలు కూర్చి వరుస కట్టారు. అవి వింటే, అన్నమయ్య ఈ స్వరాలతో ఇలాగే పాడాడా అన్న తాదాత్మ్యంలోకి నెట్టివేస్తాయి. ఆయన పాడిన కీర్తనలు వింటూంటే వేరే లోకంలో విహరిస్తున్నామన్న భావన కలుగు తుంది. ఆ మహా విద్వాంసుడి ఆత్మకి శాంతి చేకూరాలని అందరమూ ప్రార్థిద్దాం.

సుమారుగా ఏడాదిపాటు అంతరిక్షంలో గడిపిన సునీతా విలియమ్స్ భూమ్మీద అడుగు పెట్టడం భారతీయులందరూ-- ముఖ్యంగా మహిళలు-- గర్వించదగ్గ చారిత్రాత్మక సందర్భం.

ఎప్పటిలాగే ఈ సంచికలోనూ కథలు, సీరియల్స్, ఇతర ఫీచర్స్ ఉన్నాయి. గత నెలలో యండమూరి వీరేంద్రనాథ్ 'వెన్నెల్లో ఆడపిల్ల' సీరియల్ ముగిసింది. వచ్చే సంచిక నుంచి మరొక కొత్త సీరియల్ అందించాలని ఆశయం.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits








## Car Rentals

enterprise | National

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels
Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
*President*

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ విశ్వావసునామ సంవత్సర ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు.

అమెరికాలో ఉన్న మన పిల్లలకి తెలుగుభాష నేర్పించాలన్న ధ్యేయంతో పాఠశాల మొదలయ్యింది. ప్రతీ ఏటా ఎంతోమంది కొత్త విద్యార్థులు పాఠశాలలో నమోదు చేసుకోవడం మంచి పరిణామంగా భావిస్తున్నాము.

రాబోయే వేసవికాలంలో పలు కార్యక్రమాలు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల కోసం రూపకల్పన చేస్తున్నాము. ఇవే కాకుండా వేసవిలో జరగబోయే **2025** తానా సభలకి పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాటి వివరాలు అతి త్వరలోనే ప్రకటిస్తాము. ఇరు తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రులకీ, పెద్దలందరికీ జూలైలో జరగబోయే తానా సభలకి ప్రత్యేకంగా ఆహ్వానాలు అందించాము.

తానా రైతుకోసం తరపున కొన్ని ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహించాము. వీటికి విశేష స్పందన వచ్చింది. వచ్చే రెండు మూడు నెలలూ తానా సభల నిర్వహణా కార్యక్రమాల రూపకల్పన చేయడానికి ప్రణాళికలు చేస్తున్నాము. వాటి గురించి మరిన్ని వివరాలు వచ్చే సంచికలో ప్రకటిస్తాము.

సుమారుగా ఏడాదిపాటు అంతరిక్షంలో గడిపి భూమ్మీద అడుగుపెట్టిన సునీతా విలియమ్స్, బచ్ విల్‌మోర్‌లకు శుభాకాంక్షలు.

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA EXECUTIVE COMMITTEE - 2023-2025



**Niranjan Srungavarapu**
*President*



**Naren Kodali**
*Executive Vice President*



**Anjaiah Chowdary Lavu**
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Secretary*



**Bharath Maddineni**
*Treasurer*



**Venkat Koganti**
*Joint Secretary*



**Sunil Pantra**
*Joint Treasurer*



**Lokesh Konidala**
*Community Service Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Sateesh Kommana**
*Councilor-at-Large*



**Tagore Mallineni**
*International Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Sports Coordinator*



**Dr. Nagendra Srinivas Kodali**
*BOD Chair (Ex Officio)*



**Sasikanth Vallepalli**
*Foundation Chair (Ex Officio)*

# REGIONAL COORDINATORS


**Rajesh Yarlagadda**
*Appalachian*


**Sateesh Chinta**
*Capital*


**Paramesh Devineni**
*DFW*


**Venkateswara Rao Singu**
*Mid-Atlantic*


**Sriharsha Garikapati**
*Midwest*


**Krishna Prasad Sompally**
*New England*


**Ramakrishna Vasireddy**
*New Jersey*


**Deepika Sammeta**
*New York*


**Neelima Manne**
*North*


**Sriman N Yarlagadda**
*North Central*


**Suresh Patibandla**
*North West*


**Venkat Adusumalli**
*Northern California*


**Sivalinga Prasad Chava**
*Ohio Valley*


**Sekhar Kolla**
*Rocky Mountains*


**Madhukara B Yarlagadda**
*South East*


**Emesh Gutta**
*South Central*


**Sumanth Pusuluri**
*South West*


**Hemakumar Gotti**
*Southern California*

# TANA BOARD OF DIRECTORS - 2023-2025



**Dr. Nagendra Srinivas Kodali**
*Chairman*



**Lakshmi Devineni**
*Secretary*



**Janardhan Nimmalapudi**
*Treasurer*



**Srinivas Lavu**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Niranjan Srungavarapu**
*Ex Officio Member*
*President, EC*



**Naren Kodali**
*Ex Officio Member*
*Executive Vice President, EC*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Past President*



**Venkata (Raja) Kasukurthi**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Bharath Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Sasikanth Vallepalli**
*Ex Officio Member*
*Chairman, TANA Foundation*



**Vidyadhar Garapati**
*Ex Officio Member*
*Secretary, TANA Foundation*



**Vinay Maddineni**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2023-2025



**Sasikanth Vallepalli**
*Chairman*



**Vidyadhar Garapati**
*Secretary*



**Vinay Maddineni**
*Treasurer*



**Kiran Gogineni**
*Joint Treasurer*



**Ramakrishna Chowdary Allu**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivasa Kukatla**
*Trustee*



**Raja Surapaneni**
*Trustee*



**Srinivas Yenduri**
*Trustee*



**Srinivas Oruganti**
*Trustee*



**Purushotham C Gude**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Sridhar Gottipati**
*Trustee*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*President*

# రైతుకోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

**Kindly use the below link to donate generously**
**https://tana.org/donation/tana/80**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



SCAN FOR DONATION

SUPPORT FARMERS
WITH COST-EFFECTIVE, EASY-TO-USE
LIGHTWEIGHT SPRAYERS
AND PROTECTIVE KITS THAT ENHANCE
CROP PRODUCTIVITY AND ENSURE
THEIR HEALTH AND SAFETY.



PER EACH
POWER SPRAYER WITH
PROTECTIVE KIT **$100**




**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________

Address: ____________________

Email Address:____________________ Phone:____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600) (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ____________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________

Billing Address: ____________________

CV Code: ______________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION





**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with
multi-use "Tarpaulins"
for sun drying and protect
farm produce, inputs, and poultry
shelters from natural calamities."

**Donate: https://tana.org/donation/tana/80**

**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# TEKLabs Inc

*Kindling the Thirst for Knowledge*

*Learn/Practice/Innovate/Master you skills in Advanced Embedded Systems*

## ARE YOU AN ELECTRICAL / ELECTRONICS / COMPUTER ENGINEERING STUDENT ?

## SHAPE UP YOUR SKILLS IN COMPETITIVE EMBEDDED DOMAIN


**Aerospace**


**Automative**


**Medical**



**Industraial Automation**

## WHAT WE OFFER

- Excellent Instructors with over 15 years industry experience
- Hands on job oriented training with real time projects
- 24x7 Lab Access for students to practice and learn
- Help with resume preparation
- Help with interview questions
- Interview support
- On-project support
- Marketing Team for a quick placement on a client project
- E-Verified employer
- Excellent referral bonus program
- Small class size so you get personal attention from the instructor
- Competitive Salary (Percentage Ratio)
- H1B Visa & GC sponsorship
- Free Accommodation is available in MI for Students and out-of-town applicants for the duration of the Training Program and until Placement on Client Project.

## For More Details

24155 Drake Rd Suite 200-B, Farmington Hills Michigan - 48335
**Phone:** (248) 246-1865 | **Email-Id:** info@teklabsinc.com

# తానా మహాసభల నినాదం

## తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) జులై 3, 4, 5 తేదీల్లో డెట్రాయిట్‌లో నిర్వహించనున్న 24వ తానా మహాసభలకు నినాదాన్ని ఖరారు చేశారు. యువతరం మరియు నైపుణ్యం ప్రధాన అంశాలుగా తొమ్మిది నినాదాలను మేధావులు సూచించారు. అభిప్రాయ సేకరణ ద్వారా, అత్యంత ఆదరణ పొందిన 'తరతరాల తెలుగుదనం, తరలివచ్చే యువతరం' అన్న నినాదాన్ని 24 వ తానా మహాసభల నినాదంగా ఖరారు చేసినట్లు నిర్వాహకులు తెలియజేశారు. అభిప్రాయ సేకరణలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ నినాదం ఆధారంగా లోగో తయారుచేసి విడుదల చేస్తామని కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, సమన్వయకర్త ఉదయ్‌కుమార్ చాపలమడుగు తెలిపారు.

# 24వ తానా మహాసభల సర్వసభ్య కమిటీ సమావేశం

24వ తానా సమావేశాలు జూలై 3,4,5 తేదీలలో డిట్రాయిట్‌లోని నోవై సబర్బన్ షో ప్లేస్‌లో జరుగుతాయన్న విషయం తెలిసిందే. దీని ఏర్పాట్లలో భాగంగా, మార్చి 8, శనివారం ఉదయం సర్వ కమిటీ సమావేశం జరిగింది. ఇందులో 25 కమిటీలకు చెందిన సుమారు 90 మంది సభ్యులు పాల్గొన్నారు. ఇప్పటివరకు జరిగిన ఏర్పాట్లను సమీక్షించి, రాబోయే నాలుగు నెలలలో చెయ్యవలసిన పనుల ప్రణాళికను సిద్ధం చేశామని, మహాసభల కన్వీనర్ చాపలమడుగు ఉదయకుమార్ తెలియచేశారు.

ఏప్రిల్ నుంచి అన్ని తానా రీజియన్లలో ధీంతానా మరియు ఆటలపోటీలు నిర్వహించనున్నారు. పలు కమిటీలు తలపెట్టిన కార్యక్రమాలను సమీక్షించి, తగిన విధంగా వేదికలోని వసతులను పరిశీలించనున్నారు. ఇప్పటికే రెండు హోటల్స్‌తో ఒప్పందం కుదుర్చుకున్న తానా, మరో రెండు హోటల్స్‌ను పరిశీలించనుంది. దాదాపు 3,000 మంది ఒకేసారి భోజనం చేసేందుకు అనువుగా భోజనశాలను ప్లాన్ చెయ్యనున్నారు. ఇప్పటికే డోనర్ కాటగిరీలను ఖరారుచేసిన రిజిస్ట్రేషన్ కమిటీ, అందుకు అనువుగా వెబ్ సైట్ తయారుచేసి, మార్చి 12వ తేదీన అందరికీ అందుబాటులోకి తేనున్నారు.




గత అక్టోబర్ మాసంలో జరిగిన నిధుల సేకరణ కార్యక్రమంలో దాతలు 3 మిలియన్ డాలర్లకు హామీ ఇచ్చారని, వారిని ఆశ్రయించి కనీస నిధులు రాబట్టడం, అందరినీ ప్రోత్సహించి రిజిస్ట్రేషన్ చేయించటం, మహా





సభలకు ఆహ్వానితులను నిర్ణయించటం అనే మూడు ప్రధాన విషయాలపై దృష్టి సారించి మార్చి నెలాఖరుకు పూర్తి చేయ్యాలని కమిటీలను ఈ సమావేశంలో కోరారు.

మాహాసభలకు ప్రముఖులను ఆహ్వానించటానికి ఇప్పటికే ఛైర్మన్ నాదెళ్ల గంగాధర్ ఇండియా చేరుకున్నారని, ఇతర తానా నాయకులు, మహాసభల కోర్ కమిటీ సభ్యులు ఇంకో రెండు వారాల్లో ఇండియా వెళ్లనున్నారని తెలిపారు. తిరిగి ఏప్రిల్ నెలలో కలిసి పురోగతి సమీక్షించి, మహాసభల ఏర్పాట్లపై దృష్టి సారించాలని, 24వ తానా మహాసభలు అనుకున్న విధంగా ఘనంగా జరుగుతాయని తెలిపి మహాసభల కన్వీనర్ చాపలమడుగు ఉదయకుమార్ సమావేశాన్ని ముగించారు.



# డిట్రాయిట్ వేదికగా తానా పండుగకు సన్నాహాలు

అమెరికాలో అతి పెద్ద తెలుగు సంఘంగా పేరు పొందిన ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతి రెండేళ్లకోమారు నిర్వహించే మహాసభలు ప్రపంచంలోని తెలుగు కమ్యూనిటీని ఆకర్షిస్తుంటాయి. ఈ మహాసభలకు అమెరికా నలుమూలలా ఉన్న తెలుగువారితోపాటు అమెరికాలోని రాజకీయ ప్రముఖులు, ఇండియాలోని రాజకీయ ప్రముఖులు, వివిధ రంగాల ప్రముఖులు, సినీతారలు, ఇతరులు తరలివచ్చి కనువిందు చేస్తుంటారు. అలాగే తానా ఈ మహాసభల సమయంలో అందరినీ ఆకట్టుకునే నినాదంతో ముందుకు వస్తుంటుంది. ఈసారి కూడా తానా 24వ ద్వైవార్షిక మహాసభలను కనువిందుగా జరిపేందుకు సమాయత్తమవుతోంది. ఈ మహాసభలు జూలై 3 నుంచి 5వ తేదీ వరకు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షో ప్లేస్‌లో జరగనున్నాయి.

### అనుకూలమైన వేదిక

డిట్రాయిట్‌లోనూ, దాని చుట్టుప్రక్కల ఎంతో మంది తెలుగువాళ్లు నివసిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లోని వారికి కూడా ఈ ప్రాంతం అనువైనది. దానిని దృష్టిలో పెట్టుకునే నిర్వాహకులు మహాసభలకు వేదికగా డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్‌ను ఎంపికచేశారు.

### ప్రచార కార్యక్రమాలు

తానా మహాసభలకు మూడు నెలలు ముందుగానే ప్రచార కార్యక్రమాలను చేపట్టేందుకు తానా నాయకులు సిద్ధమయ్యారు. మార్చి నెల నుంచి ఈ ప్రచార కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా కమ్యూనిటీని కాన్ఫరెన్స్‌లో భాగస్వాములను చేసేందుకు వీలుగా వివిధ కార్యక్రమాలను వివిధ నగరాల్లో నిర్వహించనున్నారు. ఇందులో థీమ్ తానా పోటీలను వివిధ నగరాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఆటల పోటీలు, స్థానిక ప్రముఖులతో సమావేశాలు వంటివి కూడా నిర్వహించనున్నారు. ప్రచార కార్యక్రమాలతోపాటు నిధుల సేకరణ కార్యక్రమాలకు కూడా రూపకల్పను చేస్తున్నారు. కాన్ఫరెన్స్‌కు అమెరికాలో ఉన్న వివిధ రంగాల ప్రముఖులను, కళాకారులను, సాహితీవేత్తలను, అమెరికా చట్టసభల ప్రతినిధులను ఆహ్వానించనున్నారు.

### ఆకట్టుకునేలా నినాదం

24వ తానా మహాసభల లక్ష్యానికి అనుగుణమైన నినాదాన్ని ఖరారు చేశారు. యువతరం మరియు నైపుణ్యం ప్రధాన అంశాలుగా 9 నినాదాలను మేధావులు సూచించారు. అందులో అభిప్రాయ సేకరణ ద్వారా, అత్యంత ఆదరణ పొందిన 'తరతరాల తెలుగుదనం, తరలివచ్చే యువతరం' అన్న నినాదాన్ని 24వ తానా మహాసభల నినాదంగా ఖరారు చేశారు.

కాన్ఫరెన్స్ నిర్వహణకోసం ఏర్పాటుచేసిన కోర్ కమిటీలో సమన్వయకర్త ఉదయ్‌కుమార్ చాపల మడుగుతోపాటు కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ల గంగాధర్, కో ఆర్డినేటర్ శ్రీనివాస్ కోనేరు, డైరెక్టర్ సునీల్ పంత్ర, సెక్రటరీ కిరణ్ దుగ్గిరాల, ట్రెజరర్ జోగేశ్వరరావు పెద్దిబోయిన, తానా ఉత్తర ప్రాంత ప్రతినిధి నీలిమ మన్నెతోపాటు తానా ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రెసిడెంట్ నిరంజన్ శృంగవరపు ఉన్నారు.

### తెలుగుదనానికి పెద్దపీట

ఈ మహాసభల్లో పదహారణాల తెలుగు వైభవం కనిపించేలా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్లు కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ల, సమన్వయకర్త ఉదయ్‌కుమార్ చాపలమడుగు తెలిపారు. ఇతర కార్యక్రమాలు కూడా ఉంటాయని, రాజకీయ నాయకులతో సమావేశాలు, సినీ తారలతో మీట్ అండ్ గ్రీట్, సంగీత విభావరులు ఇలా ఎన్నో జనరంజకమైన కార్యక్రమాలను మహాసభల్లో ఏర్పాటుచేయనున్నట్లు వారు వివరించారు.

ఈ మహాసభల్లో నోవైలో ఉన్న తెలుగు కమ్యూనిటీ, డెట్రాయిట్ తెలుగు సంఘం నాయకులు భాగస్వాములవుతున్నారని, అందరి సహకారంతో ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు.


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
24th TANA CONFERENCE
తరతరాల తెలుగుదనం - తరలివచ్చే యువతరం
July 3rd - 5th, 2025
VENUE: SUBURBAN COLLECTION SHOWPLACE,
NOVI, MICHIGAN
SUBURBAN COLLECTION
SHOWPLACE
Conference Team:
Udaya Kumar Chapalamadugu
Coordinator
Gangadhar Nadella
Chairman
Srinivas Koenru
Co-Coordinator
Sunil Pantra
Director
Kiran Duggirala
Secretary
Jogeswara Rao Peddiboyina
Treasurer
Neelima Manne
Regional Representative-North
www.tanaconference.org

# తానా మహాసభలు - మీ వ్యాపార ప్రదర్శనకు అవకాశం

డిట్రాయిట్‌లో సబర్బ్ నోవైలో జూలై 3 నుంచి 5వ తేదీ వరకు జరిగే తానా మహాసభల్లో మీ వ్యాపార ప్రదర్శనలను చేయాలనుకున్నవారికి స్వాగతం పలుకుతున్నాము. వెండర్స్ ఎగ్జిబిట్స్ కమిటీని వెంటనే సంప్రదించి మీ ప్లేస్‌ను రిజర్వ్ చేసుకోండి. ఇతర వివరాలకు సంప్రదించండి.

**కళ్యాణ్ కారుమంచి – ఎగ్జిబిట్స్ చైర్ – 248 470 3252**

**రామకృష్ణ వీరమాచనేని – ఎగ్జిబిట్స్ కో చైర్ – 214 668 2178**

**అనిల్ కుమార్ చిట్టోజు – ఎగ్జిబిట్స్ కో చైర్ – 313 408 4300**






www.techinsurenceinc.com

TIA
TECH INSURANCE AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE




# PROTECT THE THINGS THAT MATTER MOST!

**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com



(512) 917-8686
Fax:1-512-829-3488
murali@techinsuranceinc.com

Contact Us: 10000 Gattis School Rd Unit 250,
Round Rock ,TX,78664

# ఘనంగా తానా మిడ్-అట్లాంటిక్ మహిళాదినోత్సవం వేడుకలు

తానా మిడ్–అట్లాంటిక్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చ్ 8, 2025న ఫిలడెల్ఫియాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం (Women's Day) వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెన్సిల్వేనియా రాష్ట్రంలోని వెస్ట్ చెస్టర్ నగరంలో పియర్స్ మిడిల్ స్కూల్‌లో నిర్వహించిన ఈ వేడుకలకు 1000 మందికి పైగా హాజరై సాంస్కృతిక కార్యక్రమాలు, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు, డైనమిక్ ఫ్యాషన్ షో, స్టాల్స్, రుచికరమైన విందుతో ఆరు గంటల నాన్‌స్టాప్ వినోదాన్ని ఆస్వాదించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా గత ఐదున్నర దశాబ్దాల నుండి డెలావేర్ రాష్ట్రంలోని డోవర్ నగరంలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ చిన్న పిల్లల వైద్యురాలు డాక్టర్ జానకి కాజాగారిని తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ జానకి కాజా అమెరికా వచ్చినప్పటి నుంచి తన అనుభవాలను వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేసారు. మన జన్మభూమి భారతదేశం లాగానే కర్మ+భూమి అమెరికా చాలా గొప్ప దేశమని 1971లో అమెరికాలో అడుగుపెట్టినప్పటి నుండి ఈరోజు వరకు ఆసుపత్రికి వెళ్లినా, 86 దేశాలు పర్యటించినా మన భారతీయ సంప్రదాయం మరచిపోకుండా తాను ఇప్పటికీ చీర మాత్రమే ధరిస్తానని, చీర మన సాంస్కృతిక గర్వానికి చిహ్నంగా ఉంటుందని పేర్కొంటూ మహిళల జీవితం సవాళ్లతో కూడినదని పట్టుదలతో, దృఢసంకల్పంతో అవకాశాలు అందిపుచ్చుకుని జీవితంలో ఎదగాలని ఆకాంక్షించారు.

తానా మిడ్ అట్లాంటిక్ మహిళల బృందం ఈ కార్యక్రమం విజయవంతం కోసం అవిశ్రాంతంగా పనిచేసింది. మిడ్–అట్లాంటిక్ మహిళా కమిటీ ఛైర్ సరోజా పావులూరి నేతృత్వంలోని బృందం ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. వ్యాఖ్యాత లక్ష్మి మంద ఎనర్జిటిక్ హోస్టింగ్‌తో అలరించారు. రాజేశ్వరి కొడాలి, భవాని క్రొత్తపల్లి, సౌజన్య కోగంటి, రవీనా తుమ్మల, భవానీ మామిడి, మైత్రి రెడ్డి నూకల, నీలిమ వోలేటి, రమ్య మాలెంపాటి, బిందు లంక, దీప్తి కోకా తదితరుల కృషిని హాజరైన వారందరూ అభినందించారు.







తానా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి తన ప్రసంగంలో మహిళలకు అభినందనలు తెలిపారు. తానా ఫౌండేషన్ మరియు ఇతర సేవాసంస్థల ద్వారా అమెరికా లోనే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూడా మిలియన్ల డాలర్లు వెచ్చించి ఎనలేని సేవలందిస్తున్న బాబురావు కాజా, డాక్టర్ జానకి కాజా దంపతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. డెలావేర్ మిడిల్ టౌన్ నమస్తే ఇండియా రెస్టారంట్ సహా వాలంటీర్లు మరియు క్రాస్ రోడ్స్ రెస్టారంట్, జో కేధార్, రాజన్ అబ్రహం ఇతర దాతలకు అభినందనలు తెలిపారు. 2025 జూలై 3 నుంచి 5 వరకు డెట్రాయిట్‌లో 24వ తానా మహాసభలు జరగబోతున్నాయని తెలిపారు. అందమైన అలంకరణలకు ఫణి కంతేటి, సంగీతాన్ని అందించినందుకు మూర్తి నూతనపాటి, రమణ రాకోతు, ఫోటోగ్రఫీ విశ్వనాథ్ కోగంటిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

తానా మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి వెంకట్ సింగు, సతీష్ తుమ్మల, సునీల్ కోగంటి, టీం స్క్వేర్ చైర్మన్ కిరణ్ కొత్తపల్లి, కృష్ణ నందమూరి, రంజిత్ మామిడి, గోపి వాగ్వాల, సురేష్ యలమంచి, చలం పావులూరి, ప్రసాద్ క్రొత్తపల్లి, కోటి యాగంటి, రవి ముత్తు, రాజు గుండాల, శ్రీనివాస్ అబ్బూరి, సుబ్బా ముప్పా, లీలాకృష్ణ దావులూరి, జాన్ ఆల్ఫ్రెడ్, హేమంత్ ఎర్నేని, సనత్ వేమూరి, హరీష్ అన్నాబత్తిన, రంజిత్ కోమటి, సంతోష్ రౌతు, ఉత్తమ్, హేమరాజ్, రాజా గందె, నాగ రమేష్, కృషిత నందమూరి, ప్రసాద్ కస్తూరి తదితరులు ఈ వేడుకలను విజయవంతం చేయడంలో కృషి చేశారు.

# తానా ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ



పదవ తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో పబ్లిక్ పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని మేయర్ ఎస్ అముద ఆకాంక్షించారు. జిజేఎం చారిటబుల్ ఫౌండేషన్, తానా సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వెయ్యి ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. శనివారం నగరంలోని వన్నియర్ బ్లాక్‌లోని వరదప్ప నాయుడు నగరపాలక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్య క్రమంలో జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, తానా జాయింట్ ట్రెజరర్ సునీల్ పంత్ర, మేయర్ అముద, NRI రవితేజతో కలిసి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు పదోతరగతి చాలా కీలకమైందని, మంచి మార్కులు సాధించడం ద్వారా ఉన్నతవిద్యకు గట్టి పునాది పడుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ శశికుమార్, ఎన్ఆర్ఐలు పాంత్ర సునీల్, ఎం. రవితేజ, పాఠశాల ఉపాధ్యాయులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.






మొక్క ఎక్కడైనా మొలుస్తుంది.
All The Best...
With Best Wishes from

❋ సాయిబ్రహ్మానందం గొర్తి

# సంగీతస్రష్టకి స్వర నివాళి



అభినవ అన్నమయ్యగా కీర్తినందుకున్న టీటీడీ ఆస్థాన విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ మార్చి 9న తిరుపతిలో కన్నుమూశారు. 600కు పైగా అన్నమయ్య కీర్తనలను స్వరపరచి వెలుగులోకి తెచ్చిన వీరు 6 వేలకు పైగా కచేరీలు చేశారు. ప్రత్యేకించి 'వినరో భాగ్యము విష్ణుకథ', 'పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు', 'జగడపు చనువుల జాజర', 'తిరువీధుల మెరసీ దేవదేవుడు', 'సందెకాడ పుట్టినట్టి ఛాయల పంట', 'ఇతడొకడే సర్వేశ్వరుడు', 'నమో నారాయణాయ నమో' వంటి కీర్తనలు ఆయనకు ఎంతో గుర్తింపు తెచ్చాయి. సంప్రదాయ కర్ణాటక సంగీతంతో పాటు లలిత సంగీతం, జానపద సంగీతంలోనూ ఆయన సుప్రసిద్ధులు. 1948లో రాజమండ్రిలో జన్మించిన గరిమెళ్ల మృదంగ విద్వాంసులైన తండ్రి నుంచి సంగీతంపట్ల మక్కువ పెంచుకున్నారు. 1978లో టీటీడీ అన్నమయ్య ప్రాజెక్టు లో గాయకుడిగా చేరిన ఆయన 2006లో ఉద్యోగ విరమణ పొందారు. 2012 నుంచి 2023వరకూ టీటీడీ ఆస్థాన విద్వాంసుడిగా కొనసాగారు. కంచి కామకోటిపీఠం, అహోబిల మఠం ఆస్థాన సంగీత విద్వాంసులుగా సేవలు అందించారు. తెలుగునాట సంకీర్తనా యజ్ఞప్రక్రియను తొలిసారిగా ప్రవేశ పెట్టిన ఘనత గరిమెళ్లకే దక్కుతుంది. 2020లో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు పొందారు.

తానాపత్రిక గరిమెళ్లవారికి నివాళులు తెలుపుతోంది.

తెలుగుభాష అజంతభాష, సంగీతభాష అని అంటారు. ఎంతోమంది వాగ్గేయకారులు కర్నాటక సంగీతానికి ఆయువుపట్టుగా తెలుగుభాషనే ఎంచుకున్నారు. అన్నమయ్య నుండి, రామదాసు, త్యాగరాజుల వరకూ అందరూ తెలుగులోనే కీర్తనలు రచించి తెలుగుకొలనులో సంగీత పద్మాలని వికసింపజేసారు.

శాస్త్రీయ సంగీత ధోరణిలో రామదాసు, త్యాగరాజ కీర్తనలూ, కృతులూ స్వరపరిచారు. ఇవన్నీ మనందరికీ స్వరాలతో తరతరాలకి అందాయి.

అన్నమయ్య విషయానికి వస్తే కొన్ని వేల కీర్తనలు రాసినా, మనకి లభ్యమైనవి తక్కువే. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, వేటూరి ప్రభాకరశాస్త్రి మొదలైనవారి దృష్టిలో పడిన అన్నమయ్య భాండాగారంలో దొరికిన వేలాది కీర్తనలు తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రచురించారు. కీర్తనలైతే లభించాయి కానీ, వాటి స్వర రచనలు లేవు. అన్ని కీర్తనలకీ రాగాలు మాత్రం ఉన్నాయి,

ఆ తరువాత తిరుపతి దేవస్థానంవారు ఒక ప్రాజక్ట్‌గా ఆడియో క్యాసెట్లు విడుదల చేసారు.

నేను తొమ్మిదో తరగతిలో ఉండగా మొట్టమొదటి సారి అన్నమయ్య కీర్తనలు విన్నాను. వాటిని స్వరపరిచి పాడినవారు శ్రీ గరిమెళ్ల బాలక్రిష్ణ ప్రసాదు. అప్పట్లో ఆయన గొంతు కంచుకంఠంలా విశిష్టంగా అనిపించింది. ఆయనే స్వరపరిచి కొన్ని పాటలు పాడారు. ఇప్పటికీ ఆయన పాడిన పాటలే ఇష్టం; శోభారాజు, బాల

సుబ్రహ్మణ్యం, ఆఖరికి బాలమురళి పాడినా కూడా.

బాలమురళి కచేరీల్లో చాలా తక్కువ అన్నమయ్య కీర్తనలు పాడేవారు. ఇదే విషయం ఆయన్ని ఒకసారి అడిగితే, బాలాకృష్ణప్రసాద్ పాట విన్నాక నాకు పాడబుద్ధి కాలేదు-- అంత స్వచ్ఛంగా, భక్తి ప్రపత్తులతో పాడటం విన్నాక, ఆయన పాటలే వినడంతో సంతోషపడిపోయే వాణ్ణి. నేను సంగీతపరంగా పాడినా, బాలకృష్ణ ప్రసాదు గారిలాగా అంత భక్తితో పాడలేననిపించి, తగ్గించేసాను. ఒకటో, అరో క్యాసెట్లు వచ్చాక, మంగళం పాడేసాను-- అన్నారు.

ఇది ఒక విద్వాంసుడు మరొక విద్వాంసుడికిచ్చే కితాబు-- అంతకుమించి గౌరవం.

బాలకృష్ణప్రసాద్‌గారి పాటలు జాగ్రత్తగా వినండి ప్రతీ అక్షరం ఆ స్వరస్థానంలో స్పష్టంగా వినిపిస్తుంది.

కీర్తనలు కూర్చిన పైనున్న అన్నమయ్య కూడా ఈయన అక్షర స్పష్టతకి మరింత మురిసిపోతాడు.

కైవల్యం ప్రాప్తి పొందిన సంగీత విద్వాంసులు బాలకృష్ణప్రసాదుగారికి మనమందరమూ కృతజ్ఞులం!

అన్నమయ్య కీర్తనలకి పర్యాయపదంగా బాలకృష్ణ ప్రసాద్ తెలుగువారికి, ముఖ్యంగా సంగీత ప్రియులకి చేరువయ్యారు. అన్నమయ్య కీర్తనల్లో ప్రతీ అక్షరం స్వర శుద్ధంగా పలుకుతూ పాడటం బాలకృష్ణప్రసాద్ ప్రత్యేకత. అన్నమయ్య కీర్తనలకి రాగాలు ఉన్నాయి కానీ, స్వరాలు లేవు. బాలకృష్ణప్రసాద్ 600కు పైగా అన్నమయ్య కీర్తన లకి స్వరాలు కూర్చారు. అవి వింటుంటే, అన్నమయ్య ఈ స్వరాలతో ఇలాగే పాడాడా అన్న తాదాత్మ్యంలోకి నెట్టివేయబడతాము. ఆయన పాడిన కీర్తనలు వింటూంటే వేరే లోకంలో విహరిస్తున్నామన్న భావన కలుగుతుంది. ఆ మహా విద్వాంసుడి ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థిద్దాం.

నాకిష్టమైన, అత్యంత ప్రియమైన బాలకృష్ణ ప్రసాదు స్వరపరిచిన ఓ నాలుగు అన్నమయ్య గీతాలు- వినరో భాగ్యము విష్ణుకథ, చూడరమ్మ సతులాల, పిడికిట తలంబ్రాల కొండలలో నెలకొన్న కోనేటి రాయడువాడు...

## Congratulations Astronauts
## **Sunita Williams & Butch Wilmore!**






# మా ఊరు పోయింది

* దేవులపల్లి కృష్ణశాస్త్రి

ఈ నడుమ మా ఊరికి వెళ్లి ఉండాలని నాకు అదే పనిగా అనిపిస్తుంది. మా గ్రామం ఎన్నడో వదిలేశాను. మహానగర వాసానికి మరిగాను కూడా. అయినా, అలాగ అనిపిస్తుంది నాకిప్పుడు అక్కడికి వెళ్లి ఉండిపోవాలని!

ఈమధ్య నా తల్లిమీదికి కూడా నా మనస్సు ఊరికే పోతుంది; మా అమ్మ ఎప్పుడో పోయింది.

పదిమందిని కూడగట్టుకుని ఎప్పటికప్పుడు కాలక్షేపం చేయడం అలవాటు నాకు. నాకెప్పుడూ చుట్టూ జనం ఉండాలి. మనిషంటే మహాఇష్టం నాకు.

నా ఆప్తమిత్రులొకరున్నారు, బహు భాషావేత్త, బోలెడు చదివారు. ఆయనంటారూ, 'ప్రపంచంలో దొరికే గ్రంథాలన్నీ ఒక విజనస్థలంలో పెట్టి, అక్కడికొక్క నర మానవుడు రాకుండా కట్టుదిట్టం చేసి, నన్ను వదిలి వేయండి; నేను హాయిగా ఉంటాను,' అని. నాకాయాన్ని చూస్తే భయమూ, జాలిన్నీ! అలాంటిచోటికే నన్ను విసిరి వేయవలసి వస్తే, 'ఏ మొరకునో మొరటునో ఒక మనిషిని మాత్రం కూడా ఇయ్యండి,' అని మొర పెట్టుకుంటాను. అలాంటి నాకు పట్టణవాసం మరీ బాగుంటుంది కదా, సావాసాలతో సందడులతో.


మా ఊరు పోయింది

దేవులపల్లి కృష్ణశాస్త్రి

TANA Patrika, April 1998

38

తానా పత్రిక

ఎన్నేళ్ల నుంచో నగరంలో ఉండిపోయాను నేను. అలా ఉండగా ఆప్తులు ఒక్కొక్కరే ఈ లోకం నుంచి వెళ్లిపోవడం మొదలుపెట్టారు. అమ్మా, అక్కాచెల్లెళ్లూ, అనుగు నేస్తాలూనూ! అయినా ఒంటరితనం అనేది అంటే, 'నా కెవ్వరూలేరు,' అనే భావం నా మనస్సులోనికి ఎన్నడూ రాలేదు. ఒక ఉత్సవంలాగ జరిగిపోయాయి అరవై ఏళ్లు, కొత్త మొగాలతోనూ, కొత్త వేడుకలతోను, తిరునాళ్లలాగా.

అసలు నాకు నెమరువేత డోకు. అంటే, వెనక్కి తిరిగి చిన్ననాడో, ఎన్నడో జరిగినవి జ్ఞాపకం చేసుకోడం. అది అసహ్యం.

ముసలితనానికి ముందుకు చూసుకోడం భయం. దానికి వెన్ను మీద ఉంటాయి కన్నులు.

ముసలితనం, పాపం ఏకాకి. పదిమందిలో ప్రవాసం అది. నాకది కిట్టదు. 'నా చిన్నప్పుడేం, ఒకసారేం,' అని ఎవరన్నా మొదలెడితే నాకు మంటేసుకొస్తుంది.

ఇలాగ ఉండగా, పడింది పిడుగు నామీద. అలాగ బతుకుకుంటూ వచ్చిన నాకు తగిలింది అఘాతం, అదివరకెన్నడూ ఎరగనిది. అప్పుడయిపోయాను ముసలిని, ఒంటరిని.

అన్ని ఏళ్లూ గడిచీ, అంత దవ్వూ నడిచి, ఆఖరున

హఠాత్తుగా ఆగిపోయినట్టని పించింది యాత్ర. కాళ్లు రెండూ లేక, కళ్లు రెండూ ఆరిపోయి, కడపలకూడా లేక, తెరువు కూడా చచ్చిపోయి జరగనట్టు. అమ్మయ్యో! అంత కన్నా దుస్థితి మరొకటుండదు.

అప్పుడు కనిపించింది నాకు ఒంటరితనం.

ధారాళంగా ఇటూఅటూ పోయే రహదారిమీద అను నిమిషం అటూఇటూ పోయే జనాన్నీ, బళ్లనీ, సందళ్లనీ చూస్తూ, కదలలేకండా నిలిచిపోయింది బ్రతుకు, మైలురాయిలాగ.

అప్పుడెందుకో అన్నాను, 'అమ్మా' అని. ఎన్నాళ్లకో అమ్మ ఒడిలో తల పెట్టుకొని పడుకోవాలనిపించింది. అప్పుడు అమ్మ నా ఒళ్లు నిమిరితే, మళ్లీ అడుగు వెయ్యగల ననిపించింది. అప్పుడే మనస్సు కూడా వెనక్కి చూడడం ప్రారంభించింది, చిన్ననాటిదాకా.

అప్పుడే మా ఊరిమీదికి కూడా పోయింది మనస్సు. అప్పటినుంచీ నా ఊహలు ఈ ముసలితనంలో అక్కడికే పరుగెత్తుతున్నాయి, సాయంకాలం గూటిలోకి పక్షుల్లా. ఏవో జ్ఞాపకం వస్తాయి ఎల్లవేళలా, మా అమ్మలాంటి మా గ్రామమూ, పరిసరాలూ, అక్కడి ప్రజానూ.

ఈమధ్య ఒక ప్రియమిత్రుడు, "నీవిప్పుడు ఏమి మాట్లాడినా, ఈ ఏమి వ్రాసినా, మీ పల్లెటూరూ, ఊరుపక్క ఏరూ, ఏటి ఒడ్డున వెదురుపొదా, పొద చెంత పుంతా, పుంతకి వెనక మావితోటా, తోట కవతల వరిచేలూ, గట్లు, పంటకాలువలూ, కోతలూ, నూర్పులు రామమందిరాలూ, రచ్చ చావళ్లూ, రావయ్య కాపూ, హరిశాస్త్రులూ, పాలేరూ, ఊరిబావి దగ్గర సూరమ్మా పేరమ్మా, నారయ్య పెళ్లీ, ఇదే గొడవ! చాదస్తుడవైపోయావు! ఇంత పట్టణం, ఇందరు జనం, ఇన్ని సందళ్లూ, నిన్ను పలికించడం లేదా?" అంటూ ఎత్తి పొడిచాడు.

"ఊహు! ఏం చెయ్యను?

"పట్టణం ప్రవాసమైపోయింది నాకు. ఇది ఆప్యా యంగా నాతో మాట్లాడదు. స్వార్థం ఇది. పట్టణంలో ఉన్నన్ని గోడలు మా పల్లెలో లేవు. ఏమో ఏమైతేనేం? నేను మాత్రం ఇక్కడ ప్రవాసినైపోయాను. విజనస్థలం అనిపించేటంత జనాభా ఉంది ఇక్కడ. అక్కడ మనిషికీ మనిషికీ, మనిషికీ చెట్టుకీ పిట్టకీ చేనుకి గట్టి చుట్టరికం ఉంది." అని మా ఊరును వర్ణించడం మొదలుపెట్టాను ఇలాగ–

మా ఊరు వెళ్లిపోతాను, వెంటనే వెడతా.

వెళ్లి అక్కడ చక్కని, చల్లని, ఇల్లు కడతా. పూరిల్లు. ఇంటి చూరులంట శాంతి చల్లదనమూ ఎప్పుడూ నా మీదకి జారుతూ ఉంటాయి.

మా ఊరికి ఉత్తరాన ఒక చెరువుంది. దక్షిణాన కూడా ఒక చెరువుంది. గాలి ఊదినప్పుడూ, మీలు ఎగిరినప్పుడూ, నీళ్లు గలగలమంటాయి. అప్పుడు చెరువు నిద్దరలో నుంచి ఒళ్లు విరుచుకున్నట్టనిపిస్తుంది.

ఆ చెరువు గట్టున ఉంటుంది మా ఇల్లు.



*తెలుగు భావ కవితా రంగంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి ఒక ముఖ్య అధ్యాయం. తూర్పు గోదావరి జిల్లా పిఠాపురం దగ్గరలోని చంద్రపాలెం గ్రామంలో 1 నవంబర్ 1897న జన్మించారు. రేడియోలో లలితగీతాలు, నాటికలు, సినిమాల్లో పాటలు రాయడం ద్వారా ప్రఖ్యాతి పొందారు. చిన్న వయసు నుండే రచనలు ఆరంభించారు. 1929లో రవీంద్రనాథ్ టాగూర్‌ను కలిసిన తర్వాత ఆయన కవిత్వంలో భావుకత వెల్లి విరిసింది. 1945లో ఆకాశ వాణిలో చేరి అనేక పాటలు, నాటికలు రచించారు. భావకవిగా, 'ఆంధ్రా షెల్లీ'గా ప్రసిద్ధులైన దేవులపల్లి బి.ఎన్. రెడ్డి ప్రోత్సాహంతో '1951లో మల్లీశ్వరి' చిత్రంతో సినిమా రంగంలో అడుగుపెట్టారు. సినిమా పాటకు కావ్య గౌరవం కలిగించారు. గొప్ప వక్తగా, రచయితగా, భావకవుల ప్రతినిధిగా పేరు పొందిన కృష్ణశాస్త్రి గొంతు 1963లో అనారోగ్య కారణంగా మూగబోయింది. కానీ ఆయన రచనాపరంపర కొనసాగింది. 24 ఫిబ్రవరి 1980న మరణించారు.*

మా యింటి వెనకాలే వెలమ దొరల దివాణం ఉంటుంది, నల్లని ఎత్తైన పేద్ద రాతిగోడలతో. ఒక గోడ బీటవేసి దానిలో నుంచి రావిమొలక లేచి నిలబడి ఉంటుంది. ఆ రావిమొలకను చూస్తే దిగులు వేస్తుంది, పెరిగి పెరిగి గోడను బద్దలుచేసి పడగొడు తుందేమో అని.

ఇందుమతి చనిపోయాక అజమహారాజు హృదయాన్ని ఛేదించే శోకశంకువును సౌధతలాన్ని భేదించే రావి మొలకతోనే పోలుస్తాడు కాళిదాసు.

ఆ దివాణపు గోడలలో నుంచి ఒక్కొక్కవేళ రాణివాసపు నిట్టూర్పులు విన్నట్టూ, వేరొక్కసారి వెలమవీరుల హుంకారాలు విన్నట్టూ అనిపిస్తుంది.

ఎప్పుడైనా హజారం దగ్గర దొరగారు కనబడతారు. ఆయన ఆరడుగుల ఎత్తు. విరిచి వెనక్కు కట్టిన జరీ అంచు పంచ, దక్కిణీ తరహా పాగా, బుగ్గ మీసమూ, అంగరఖా, 'కట్టెర్ర సెరల దీర్ఘవిలోచనములు,' నుదిటిపై పెద్ద నామాలూ, వీటితో ఏ బొబ్బిలి యుద్ధవీరులో అనిపిస్తారు ఆయన.

దివాణానికి ఎదురుగా రావిచెట్టు ఉంటుంది. ఆ పక్కనే రామకోవెల. రావిచెట్టు క్రింద పెద్ద అరుగు ఉంటుంది. ఆ అరుగు ఎప్పుడూ ఖాళీగా ఉండదు. ఎవరో నలుగురు దానిమీద కూర్చుని, ఊసులాడుకుంటూనే ఉంటారు. ఇద్దరు కన్ను మూసుకుని ఉంటారు. ఆ రోజులలో మా ఊరే అరమోడ్పు కన్నులాగా ఉండేది, మహాశాంతంగా, మేలుకుని కలలు కంటున్నట్టు.

మా ఊరిని గురించీ మా ఊరిలో జనాన్ని గురించీ రావిచెట్టుకి తెలియని సంగతేలేదు. ఊళ్లో అందరి ఊసులూ వింటుంది. కలహాల కబుర్లు వింటుంది. పంచాయితీ తీర్పులు వింటుంది. రాత్రిళ్లు రామాయణం పురాణం వింటుంది. అందుకనే మా ఊళ్లో ఒక సహజకవి అన్నాడు,

'రామశాస్త్రి భారతం పురాణం చెపుతుంటే,
రావిచెట్టు ఊ కొట్టు,
రంగయ గురు పెట్టు.' అని.

పురాణం అంటే జ్ఞాపకం వచ్చింది. రాత్రి తొమ్మిది గంటలు అయాక మా ఊళ్లో పురాణపఠనం ప్రారంభం,



మా ఇంటిముందు ఖాళీస్థలంలో. ఇటు రామశాస్త్రిగారు కూర్చుంటారు, ముందు వ్యాసపీఠంతో దానిమీద పెద్ద పంచాంగం సాటి పాతకాలపు భారతం. పక్కన ఆముదం పోసిన ప్రమిదతో సెమ్మా.

నిజానికి శాస్త్రిగారికి పుస్తకం అక్కరలేదు. భారతం కంఠస్థం. ఎదురుగా చీకటిలో ముదుక దుప్పటులు కప్పుకునీ, ముసుగులు వేసుకునీ, నీడలలాగ గ్రామవాసులు. పైన విశాలాకాశంలో ధగధగ మెరిసే నక్షత్రాలు, చచ్చి స్వర్గాన ఉన్న భారతవీరుల్లాగ, ఈ లోకాన్ని కనిపెట్టేవాళ్ల చూపుల్లాగ. ఎదురుగా కూర్చున్న శ్రోతల నుంచి కూడా అక్కడా అక్కడా చుక్క వంటి చుట్టనిప్పు కనబడుతుంటుంది. ఆ చీకట్లో శాస్త్రిగారి గొంతు ద్వాపరయుగం నుంచి వస్తుంది. ఆయన కంఠరవ పక్షాల మీద శ్రోతల మనస్సులు ఆదికాలాలదాకా ప్రయాణం చేస్తాయి.

పగలు మన కళ్లు కనబడినంత మేరే చూస్తాయి. రాత్రి రామాయణం దాకా చూస్తాయి.

ఆముదం దీపం కూడా పురాణం ఆలకించడంనే నెరుగుదును. ఆలకించి అటూ ఇటూ తల ఊపుతుంది.

మా గ్రామవాసుల్లో రామాయణ, భారత కథలు తెలియనివాళ్లు లేరు. ఎందరికో భారతంలోనివి వందల కొలది పద్యాలు వచ్చు. అయితే, వాళ్లు అక్షరాస్యులు మాత్రం కారు.

అయినా మహర్షులు వ్రాసిన గాథలు వినివిని, మా గ్రామవాసులు భూలోకం నుంచి పరమపదం దాకా నిత్యమూ రాకపోకలకై నిచ్చెన కట్టుకున్నారు. ఆ సంస్కృతి ఆవరణలో వాళ్లది ఒకే ఒక సంసారం. కనుక జాతి అంటూ, ధనమంటూ, చదువంటూ తేడాలు లేకుండా,

'మాఁవా అన్నా పిన్నీ వొదినా' అయిపోయి అందరూ కలిసి ఉండేవాళ్లం.

రామశాస్త్రి పురాణం చెపుతుంటే నిద్రపోయే రంగయ్యకాపు నాకు బావ. ఎంత నిద్రపోయినా, అతనికి వచ్చును భారతంలో పద్యాలు.

మా ఇంటి పక్కనున్న మాదన్న పద్మసాలి. చెంతనే ఉన్న మామిడిగుబురులోని కోయిలకన్నా, మలయానిలం కన్నా, ముందుగా రాట్నాన్ని లేపేవాడు. అది జుమ్మని


TANA Patrika, April 1998

39

తిరుగుతూంటే, వీధి కొకపక్కన, వీధినిలువున పడుగు పేకలు పన్నేది అతని పెండ్లాం. కొంత దూరాన మా కావయ్య మేస్టారుగారి బడి.

మా గురువుగారిని గూర్చీ, బడిని గూర్చీ మరొకసారి బాగా జ్ఞాపకం తెచ్చుకుని చెపుతాను. ఇవి మాత్రం కొట్టవచ్చినట్లు ముందుకు తోసుకుని వస్తున్నాయి. కనుక చెపుతాను– ముక్కు కొసదాకా జారిన కళ్లజోడూ, ఏడాది పొడుగునా తొడుగుకునే కోటున్నూ.

కొందరు పిల్లలు, 'రావిచెట్టుమీద చిలకోయ్, కాఁవయ్యమేస్టరు పిలకోయ్,' అని పాడేవారు. వాళ్లకి కూడా ఆయనంటే భయమూ, ఇష్టమూను. నాకు మా నాన్నగారి మీద ఉన్నంత ఇష్టమూ, భయమూ ఆయన అంటే.

ఆ బడి పక్కనే శ్రీ రాములు అంగడి. అంగడిని మావైపు కొట్టు అంటారు. నల్లగా, పెద్దనామాలూ అతనూ వెంకటేశ్వరస్వామిలాగ ఉండేవాడు. కొమ్ములతోటి ఉన్న చెట్టు సెమ్మా చుట్టూ రామభజన నడపడంలో శ్రీరాములు దిట్ట.

జియ్యన్న మరీని; జియ్యన్న భక్తుడు. నిజంగా భక్తుడు. అతనికి పూర్వగాథలలో పూర్తిగా నమ్మకం. అతని వంటివాడే నయం అనిపిస్తుంటుంది నాకు అప్పుడప్పుడు.

నమ్మకపోతే పూర్తిగా నమ్మగూడదు. నమ్మితే సందేహించకుండా, పదితలల రావణాసురుణ్ణి వేయి చేతుల కార్తవీర్యుణ్ణి పడగొట్టడానికి అవతరించిన పరమాత్ముని గాథలన్నీ నమ్మాలి. అలాగ పట్టుకుని నమ్మేవాళ్లకి గట్టిగా పడతాయి అడుగులు యాత్రామార్గం మీద. మాది కవి పండిత కుటుంబం, ఎన్ని తరాల నుంచో.

మా ఊళ్లో కూచిమంచి తిమ్మకవి సార్వభౌములు కూడా కాపురం ఉండేవారు, వారి కడపటి రోజుల్లో. గ్రామానకు తూర్పున పెద్ద మట్టిగోడలతో ఆవరణ కనబడుతుంది. దానిలో ఉండేదేమో వారి వీడు. ఆ పడిపోతున్న గోడల సందులలో నుంచి జిల్లేడు పొదలూ అవీ కనబడుతూ ఉంటాయి. నాకటువైపు వెళ్లడం కొంచెం బెదురు.

అవి దాటగానే వరి పొలాలు. ఒకచోట పొలానికీ పొలానికి నడుమ, సరిహద్దుగట్టుమీద, పెద్ద తాటిచెట్ల వరస తీర్చివేసినట్లు!

గాలిలో తాటాకుల మర్మగం ఎంత బాగుంటుంది! గాలి వేళ్లు తగిలి పరవశమై తాటిచెట్టు తలూపుతూ ఎంత రక్తిగా కథ చెపుతుంది! నేననుకునే వాణ్ణి, ఆ తాళవనం మా ఊరి వెలమ దివాణంవారి పాత కథలు చెపుతుందని. తరువాత తెలుసుకున్నాను, మరొక కవిగూడా విన్నాడని, 'పాటలాధరి చెట్లు చేమలకై పాడుతుంటే, తాళవనమున ఆగి చంద్రుడు తాను చెవి ఒగ్గడం.'

ఆ తాటితోట చెప్పినట్టే, ఎత్తుగా ఉన్న దివాణపు స్తంభాల మీది విటంకాల నుంచి పావురాలూ చెప్తాయి.

పావురపు కువకువను అరమోడ్పు కన్నులతో వినాలి. అది చల్లగానూ ఉంటుంది. అంతరంగాన్ని ఆవంత కదుపుతూనూ ఉంటుంది.

అక్కడ, ఆ తాటి తెరువు పక్కన, గట్టున కూర్చుంటే ఆకుల రవళీ, దూరాన ఓ చెట్టు కింద రెండు మూడు దూడల్ని కాస్తూ పుట్టగోచీ పాగాతో గొల్ల పిల్లవాడూ, నడుమ నడుమ వాని పాటా, ఆవుదో దూడదో అంబా రవమూ, చిటుక్కున చెట్టుకొమ్మమీది నుంచి వడ్రంగిపిట్ట టక్కు టక్కుమని కొట్టే చప్పుడూ, తుర్రున ఎందుకో ఎగిరే పాలపిట్ట రెక్క నీలిచాలూ, హఠాత్తుగా దూకిదూకి అడ్డుగా పరుగెత్తే లేగదూడా, అప్పుడూ ఇప్పుడూ దూరం నుంచీ దగ్గర నుంచీ ఒక పొలికేకా, నూర్పులదో కోతలదో సందడీ, గాలి రెక్కలమీద అడపా తడపా వచ్చే గ్రామ కలకలమూ, గట్లనూ పుట్లనూ దాటి గంతులేస్తూ పోయే



గూడులేని బండీయెడ్ల మెడగంటల సవ్వడి, చక్రపు టిరుసుల కిరకిరా, – ఆరుకాలాలూ కాలాలకనుకూలంగా వీటి అన్నిటిలోనూ మార్పులు, చేనూ తోటా చెరువూ పల్లే ప్రజా కలిసి, ఒకరినొకరు తెలిసి, బతకడమూ, ఎంత బాగుండేది, ఎలా ఉండేది మా ఊరు !

మా ఊరు పక్కనే మరీ పెద్ద ఊరు ఉండేది– దానిని పట్టణం అనవచ్చేమో! అది మా రాజుగారిది.

అక్కడికి రోజూ వెళ్లేవాణ్ణి నా తండ్రితో పెత్తండ్రితో. ఎలాగ? ఒక్కొక్కప్పుడు చెరువు ఒడ్డునా, పాలంగట్లా, పుంతలా, మలుపులా బడి నడిచి వెళ్లేవాళ్లం.

రెండు మైళ్ల దవ్వు కాశీ అంత దూరంగా అప్పుడు ఉండేది. అయినా బాగుండేది.

ఒక్కొక్కప్పుడు నేను, రంగయ్య కాపు మూపుమీద కూర్చుండేవాణ్ణి. నేనంటే అతనికి గారాం. చెప్పానుగా, అతన్ని బావ అనేవాణ్ణని. అలా నడిచి వెడుతుంటే, మా నాన్నగారో బాబయ్యో నాకు అమరం చెప్పేవారు, రఘు వంశమున్నూ.

ఇంతలో దూరాన్నుంచి, దక్షిణకాశీ అయిన ఆ పట్టణం పరిసరాల ఉద్యానవనాల్లో నుంచి, 'మేము ఉన్నాం నీకేమి భయం లేదన్నట్టు పరమశివునిదిన్నీ, మాధవదేవునిదిన్నీ, ఆలయ గోపుర విమానాలు ఠీవిగా ఆకాశంలోకి పొడుచుకుని కనబడేవి.

అప్పుడు నా కనిపించేదీ, ఆ పట్టణం యావత్తూ ఉభయ సంధ్యాసమయాల్లో కోవెలవైపు తిరిగేదనిన్నీ, పగలల్లా మహారాజ మందిరంవైపు తిరిగి ఉండేదనిన్నీ.

ఎవరో అన్నారీమధ్య, 'ఇప్పుడా పట్టణం కోటవైపు గాని కోవెల వైపుగాని మొగం తిప్పడంలేదు. వాటివైపు వీపు తిప్పి పంచదార ఫేక్టరీ వైపు తిరిగి చూస్తుం'దని; నేను వినిపించుకోలేదు ఆ మాటలు!

ఇలాగ మా ఊరిని గురించి నా నేస్తంతో చెప్పు కుంటూ పోతుంటే, ఎన్నో స్మృతులు దొంతర దొంతరు లుగా మనస్సులోనికి తోసుకుంటూ వచ్చాయి.

కొన్ని స్మృతులు దిగులు కలిగిస్తాయి. మనస్సులోకి వచ్చి, మునిమాపు చీకట్లో మందిరంలోనికి వచ్చే గబ్బిలా ల్లాగ. మరికొన్ని ఉదయాన్నే ఇంటి కిటికీలో నుంచి లోనికి చొరబడి గిలిగింతలు పెట్టో, ఒళ్లు నిమిరో, లేపే సూర్య




కిరణంలాగ, గాలి కెరటంలాగ ఉంటాయి. కొన్ని అడపా తడపా పెళ్లిపందిట్లో అత్తరు వాసనలాగ తగుల్తాయి. వేరొక కొన్ని క్రేవనే ఉన్న ఇల్లాలి కుంతలాల నుంచి తటాలున సాంబ్రాణి వాసనలాగ స్ఫురిస్తాయి. కొన్ని వేసంగి సందెలో మల్లె తావిలాగ పులుగు కూతలాగ హాయి అనిపిస్తాయి.

నా మిత్రునితో నా గ్రామ విశేషాలను గురించి చెపు తుంటే ఇన్ని రకాల స్మృతులు ఎన్నెన్నో నా లోపల అలము కొన్నాయి.

మరి ఆ హాయిలో, ఆ ఆవేశంలో మా గ్రామానికి బయలుదేరి వెళ్లాను.

"చంద్రంపాలేనికి త్రోవ ఇదేనా?"

అవును ఈ రోడ్డక్కడికే పోతుంది. ఈ బస్సుకూడా అక్కడికే. అదుగో దూరాన ఆ టూరింగు సినిమా డేరా!"

త్వరగా ఊళ్లోకి నడిచి వెళ్లాను.

అక్కడ నా చంద్రంపాలెం లేదు.

మా ఊరు పోయింది!

*తానాపత్రిక, ఏప్రిల్ 1998*


మా
ప్రయాణ జ్ఞాపకాలు

# రాజుల ఆడోళ్ల హోటేలు

ఇది చాలా ఏళ్ల క్రితం... నా చిన్నప్పటి మాట.

ఆ సాయంత్రం మా రాంపురంలో నేనెక్కిన విశాఖపట్నం బస్సు, కాకినాడ, పిఠాపురం, కత్తిపూడి జంక్షనూ అన్నవరం దాటుకుంటా ఇంకొంత దూరమెళ్లే టప్పటికి బాగా రాత్రయిపోయింది.

బస్సు రోడ్ పక్కనోచోటాపి, "భోజనాలకు దిగేవోళ్లు దిగండి మరి," అంటా అరుస్తా దిగిపోయేడు డ్రైవరు.

దిగి చుట్టూ చూసేను.

ఎడంపక్క కాస్త దూరంలో ఏదో ఊరున్నట్టు కిర్సనాలు దీపాలు కనిపిస్తుంటే, "ఏ వూరది?" అన్నాను.

"తేటగుంట... తింగరోళ్లా చీకట్లో అటూ ఇటూ తిరక్కుండా ఈ హొటేల్లో తొందరగా తినేసెక్కు... బస్సెల్లిపోద్ది," అన్నాడు కండక్టరు.

హోటల్లో కెళ్లేను.

తాటాకుతో నేసిన ఆ హొటేల్లో ఆడోళ్లే సప్లై చేస్తున్నారు, ఆడోళ్లే ఎంగిళ్లు తీస్తున్నారు. ఆడోళ్లే గిన్నెలు కడుగుతున్నారు. అంతా ఆడోళ్లే. అదేదో రోట్లో దంచిన పచ్చడి... అన్నంలో కలుపుకుంటే ఆ రుచి ఇలాగలాగ లేదు. ఆ తర్వాత 'పప్పుచారు' అంటా వేసిందా ఆడమనిషి. ఎంత బాగుందా పప్పుచారు! ఇంక కోడిమాంసం వేపుడు!!

అది రాజుల హోటలంట. లోపల రాజుల ఆడోళ్లే వంటలు చేస్తారంట. తినేసి నోళ్లు డబ్బులిస్తుంటే తడికెనక నించి వయసులో వున్న రెండు బంగారపు గాజుల చేతులొచ్చి అందుకుని చిల్లరిస్తున్నాయి.



ఆత్రేయపురంలో రోడ్డు పక్కనే కృష్ణంరాజుగారి హోటల్లో పెసరట్టు. అక్కడ కూడా ఆడోళ్లు అట్లు లోపలేస్తా అరిటాకేసిన పళ్లాల్లో మాసిపోయిన కర్టెన్ వెనకనించి అందిస్తుంటారు.

మధ్యాన్నంమాట్ల చికినో మటనో చేపో ఏదో ఒకటే ఉంటది. వెళ్లి తింటే అచ్చం మనింట్లో తిన్నట్టే ఆ రుచి.

హోటలు ఓనరు కృష్ణంరాజుగారిప్పుడు లేరు. మొన్నే ఎనభై రెండో ఏట కాలంచేసినారి భార్య లక్ష్మీ కాంతంగారు కాసిన పులచ్చేపల పులుసు రుచి అలాగిలా గుండదు.

ఎలాక్కాస్తారో రెసిపీ ఆవిడ దగ్గర కనుక్కుని అదీ, మా కొండూరి రామరాజుగాడు చెప్పిన రెసిపీతో మిక్స్ చేసేసి, 'చిట్టెమ్మ కాసిన చేపల పులుసు,' అని కథ రాస్తే ఎంత రుచిగా రాసేరు అంటా మెచ్చుకున్నారంతా. సినిమా యాక్టర్ వాణిశ్రీగారయితే ఫోన్‌చేసి చాలాసేపు మాటాడేరు నాతో.

*

కూసిమంచి నాగన్న హోటల్లో ఇరవై ఆరు కూరలతో భోజనం. అన్నీ వెజిటేరియన్ కూరలు. ఆదివారం పూట మూడు కూరలు తగ్గుతాయి.

ఆవేళ తిన్నప్పుడు ప్రతీ కూరా బాగుంది.

"రాత్రిపూట ఉండదు సార్. ఒక్క మధ్యాన్నం మట్టుకే. ఆమధ్య ఈనాడు ఆదివారం బుక్‌లో రాసేరు మా హోటలు గురించి. ఏదో పేరు కోసం నడుపుతున్నాంగానీ, పెద్ద ప్రాఫిట్టేం వుండట్లేదండీ," అన్నాడు నాగన్న.

ఖమ్మం దాటేకా కల్లూరు. మ్యూజిక్ డైరెక్టర్ మా చక్రిగాడి క్రిష్ణక్క అత్తోరి ఊరది.

ఆ కల్లూరులో రోడ్డుకి కుడిపక్కన, 'ఇదే చౌదరీ మిలటరీ హోటల్' తిరువూరు దాటడానికి ముందు రైట్ సైడ్‌లో వుంటుంది. హోటలు ఓనరుగారి మనవడు బోసు.

ఆకేసినెంటనే మనం నీళ్లు జల్లుకున్నాకా, గోంగూర పచ్చడి ముద్దేస్తారు. తర్వాత పొగలుగక్కే అన్నం, ఆ తర్వాత ఆ అన్నం మీదేసే చేపల పులుసు రుచి బాగుంటదని సపరేటుగా చెప్పను.

ఆ రూట్లో వెళ్తున్నప్పుడల్లా అక్కడే తినడం వల్ల ఆ చౌదరిగారి మనవడు బోసుగారు నాకు ఫ్రెండయి పోయేడు.



పిఠాపురంలో సూరిబాబు హోటలు



ఈ పాలసని వలవేసి పట్టాల్సింది యానాం, కోటిపల్లి గోదార్లలో కాదు, ఒక్క దవిళేశ్వరం గోదాట్లో మాత్రమే.
ఎర్ర నురుగు తింటా సముద్రంలోంచి ఇక్కడిదాకా ఎదురీదుకుంటా వచ్చే దాని రుచి అప్పుడే.

ఒకసారెళ్తే, "ఇవ్వేళ్టి నుంచి నాలుగురోజులు పాటు చేపల పులుసుండదండి మా హోటల్లో," అన్నాడు.

"ఎందుకూ?" అన్నాను.

"చేపలు పట్టే భిక్షపతిగాడు తిరపతెళ్లేడు గదా!"

అర్థం కాలేదన్నాను.

వాళ్లకి మూడు చెరువులున్నాయంట. భిక్షపతి వాటిల్లోంచి పట్టిన చేపలే ఈ హోటల్లో పులుసు కాస్తారంట. బయట చేపలు కొనరంట.

భళేగుందీళ్ల స్టోరీ అనుకుంటా మొన్నక్కడ తిన్న పులుసు రుచే తల్చుకున్నాను.

ఆ కొల్లూరూ వైరా దాటేకా లెఫ్ట్‌కి భద్రాచలం మలుపు తిరగబోతుంటే తగిలే తల్లాడలో మట్టమ్మ హోటల్లో చేపల పులుసు కూడా ఫేమస్. అయితే పెద్ద పెద్ద ముక్కలుంటాయి.

ఆ హొటేల్లో అడుగెడితే లారీలోళ్లమయం.

*

చిత్తూరు వల్లీభవన్‌లో సాంబార్ ఇడ్లీ ప్లేటు మీద ప్లేటు లాగేసిన జనార్ధనమహర్షి నాకిక్కడ సాంబారిడ్లీ అంటే మామూలిష్టం కాదన్నాడు.

నిజమే... తిన్న మాక్కూడా అలాగే వుంది. తనికెళ్ల భరణి కూడా రెండు ప్లేట్లు ఇడ్లీ మూడు మగ్గుల సాంబారు వేయించుకుని తింటా ఈ విషయంలో వాళ్ల శిష్యుడ్ని (అంటే జనార్ధనమహర్షిని) మించిన గురువయిపోయేడు.

అద్సరేగానీ... చౌడేపల్లిలో మా నాయుని కృష్ణ మూర్తిగారి పెద్ద వదినగారు చేసే రాయలసీమ వంటలన్నీ అమోఘమే. అన్నంటికంటే ముఖ్యంగా రాగి సంకటీ, చింతకాయ, చెనిక్కాయల పచ్చడి.

*

మద్రాసులో అన్నేళ్లుండి ఇళయరాజాగారి కూడా తమిళనాడులో అన్నిచోట్ల కల తిరిగి అన్నిరకాల కాఫీలు తాగిన నేను వేమూరి సత్యనారాయణగారి భార్య శ్రీలక్ష్మిగారి కాఫీ రుచిని మర్చిపోడం కష్టం. నేనాళ్లింటికెళ్తే అడగక్కర్లేదు. 'అమ్మో వంశీ దిగేడు,' అంటా ఆవిడే స్టౌ దగ్గరకెళ్లిపోద్ది.

*

చాన్నాళ్ల క్రితం మిత్రుడు విజయ్‌బాబుతో కల్సి కూనవరం వెళ్తా ఘాటీ దిగి చింతూరు సుజాతా మెస్‌లో చేసిన భోజనం బాగుందని నా ఫేస్‌బుక్ పేజీలో రాసేను.

మళ్లీ ఆ పక్కకెళ్లినప్పుడు చూస్తే బిజినెస్ బాగా పెరిగినట్టుంది. జనం చాలా బాగున్నారు.

నన్ను కల్సిన ఆ హోటలు భార్యాభర్తలు, "మీరు పోస్ట్ పెట్టేకా అందులో చదివి వచ్చేం అన్నారు చాలా మంది. అంతా మీ పుణ్యమే," అన్నారు.

"మీ భోజనం బాగుండడం వల్ల రాసేను... నా పుణ్యంగాదు మీ వంట గొప్పదనం," అన్నాను.

*

గోదావరికి ఎడంపక్కనున్న కొరుటూరు ఒడ్డునించి చూస్తే పాపికొండల వరసలో మొదటి కొండ కనిపిస్తుంది.

వెనకటికి షూటింగ్‌కెళ్లిన నేను గోదారి అంచునంటే అంచునే కట్టిన ఆ కొరుటూరు ట్రైబల్ గెస్ట్‌హౌస్‌లో దిగి నెలరోజులు పైనున్నాను.

ఉన్నన్ని రోజులూ ఊళ్లో పెంటమ్మ హోటల్లోనే పొద్దుట ఫలహారం.

ఇడ్లీ సరే... బొబ్బర్లతోనూ, అలసందల్తోనూ అట్లు వేసేది. పుల్లగా వున్న పచ్చడి. 'దేంతో చేసేవు?' అంటే, 'చింతపండూ పచ్చి శనగపప్పూనండి,' అనేసేది.

ఇంకాస్తేయమని అడిగితే తను పాక లోపల చీకట్లో వుండడం వల్ల వాళ్లాయనే వెయ్యడానికి పచ్చడి గిన్నెతో వచ్చేవాడు.

నాకు నచ్చడం వల్ల రోజూ ఇదే పచ్చడి చేస్తుంది గానీ లేకపోతే రెండు రోజులకొకటి మారుస్తుందంట.

"పెసరట్లు వెయ్యవా?" అన్నాను.

"పెసలు మాకు పండవండి... మీరు కింద నించి తెప్పించండి వేసిస్తాను," అంది.

ఆ వూరి సర్పంచి వాళ్లాయనేనంట. "కిందకి మా పన్ల మీదెళ్లినప్పుడు నే తెస్తానుండండి," అన్నాడుగానీ తేలాదా మనిషి.

"బహుశా తన పనుల్లో బడిపోయి నా సంగతి మర్చిపోయేడేమో," అన్నాను గెస్ట్‌హౌస్ ఖాళీచేసి కిందకి దిగిపోయేరోజు.

ఆమధ్య హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో కల్సిన డైరెక్టర్ సుకుమార్‌గారు, "నేను రంగస్థలం అక్కడే తీసేను. ఆ వూళ్లో మీ గురించి చెప్పుకున్నారు. అక్కడున్నన్నాళ్లూ నా టిఫిను పెంటమ్మ హోటల్లోనే... ఆ అట్లూ, పచ్చళ్లు భలే రుచిగదాండీ," అన్నారు.

"అలాగాండీ," అంటా నవ్వేసిన నేను, "అక్కడ చాన్నాళ్లనించి తీస్తన్నాను సిన్మాలు," అన్నాను.

"ఎన్నాళ్లనించీ?" అన్నాడాయన.

"1984లో వచ్చిన ప్రేమించు-పెళ్లాడు సిన్మా గుర్తుందా! అందులో ఈ చైత్రవీణా... అన్న పాటలో కొన్ని షాట్స్ ఆ కొరుటూరు రేవులో చెట్టు దగ్గరే తీసేను."

"అవును గదాండీ!" అన్నారు సుకుమార్‌గారు.

*

అనుమానాస్పదం సినిమా ఆనాడు అన్వేషణ తీసిన తలకోన అడవుల్లో తీద్దామనెళ్లి ఆ ప్రాంతం మొత్తం మారి పోడం చూసి, వద్దులే, మారేడుమిల్లిలో తీద్దాం అని డిసైడయిపోయి రంపచోడవరంలో కేంప్ పెట్టించేను.

ఇంకా వెలుగు రాకండానే షూట్‌కి బయల్దేరిపోడం నాకలవాటు. ఆ టైముకి ప్రొడక్షనోళ్ల బ్రేక్ఫాస్ట్ ఇంకా రెడీ అవ్వకపోడంతో బయటెక్కడన్న తినెయ్యడం పూర్వంనించీ అలవాటు.

టిఫిను బాగుండే హోటలు ఈ వూళ్లో ఎక్కడుందీ అని ఎంక్వైరీ చేస్తే రకరకాల హోటళ్లు చెప్పేరుగానీ పోలీస్టేషన్ ఎదురుగుండా కనిపించిన భాగ్యలక్ష్మి హోటల్లో కెళ్లేను.

పెసరట్టు రుచి బాగుంది.

అక్కడ్నుంచి ప్రతీరోజూ ఆ హోటలు ముందే నా కారాపేవోడ్ని. నన్ను చూసిన మా యూనిట్లో ఒకొక్కడూ ఇక్కడికి జేరడం మొదలెట్టేరు. ఆర్టిస్ట్ జయప్రకాష్ రెడ్డయితే తన హాట్ పేక్‌లో మినిమం పది అట్లేయించుకు తెమ్మనే వాడు.

దాంతో మా దగ్గర టిఫినలాగే వుండిపోయి, బయట పారెయ్యాల్సొస్తందని ప్రొడక్షనోళ్లు గోల.

మా యూనిట్ జనం పుణ్యమా అని చాలా తక్కువ టైములోనే చాలా పాపులరైపోయినా భాగ్యలక్ష్మి హోటలు ముందు చాలామంది జనం పెరిగిపోడంతో పోలీ

సోళ్లు అక్కడ్నుంచి ఖాళీ చేయించేస్తే పాలిటెక్నిక్ కాలేజీ పక్కనున్న రోడ్ సైడుకి మారి పోయిందంట.

*

ఈ హోటళ్లూ రుచులూ ఒకెత్తయితే సఖినేటిపల్లిలో పంచాయితీ ఆఫీసెదురుగుండా వున్న చిన్ని పాక... సూరిబాబు హోటలు ఒకెత్తు. మాయదారిది... సూరి బాబు వంట రుచి కన్నా అతని ప్రేమ రుచి మాగొప్పది.

సూరిబాబు పెసరట్టు తిన్నోళ్లెవరూ జన్మలో మర్చి పోలేరు.

పల్లెటూళ్లలో పెద్దోళ్లు ఊళ్లో ఉన్న చిన్ని చిన్ని హోటళ్లకెళ్లడం నామోషీ ఫీలవుతారు. నాకు తెల్సి మా పసలపూడిలో పెద్ద పెద్ద రెడ్లెవరూ ఊళ్లో ఉన్న కృష్ణ హోటేల్కిగానీ, కిల్లీరన్న హోటేలుకిగానీ వెళ్లడానికి పరువు తక్కువగా ఫీలయ్యేవారు. మా వూళ్లోనేగాదు ప్రతీ ఊళ్లోనూ ఇంతే అనుకుంటాను.

అలాంటిది సఖినేటిపల్లిలో వున్న రాజులంతా సూరిబాబు హోటేల్లో తినడానికి సిగ్గుపడరు. సూరిబాబుని నాకు పరిచయం చేసిన దిలీప్‌రాజుగారయితే మరీని. రోజూ నే వెళ్లేటప్పటికి ఆ పాక బల్లమీదే కూర్చుని టిఫిను తింటూ నన్ను జూసి నవ్వేవోడు.

మేటర్లోకొస్తే సూరిబాబు పిండిలో ఏం కలుపుతాడో ఏమోగానీ అతని పెసరట్టు రుచి అలాంటిలాంటి రుచి కాదు. అమోఘమైన రుచి.

వెళ్లిన నేను రెండు ఉప్మా పెసరట్లకి తక్కువ గాకండా తినిగానీ బయటికొచ్చేవోడ్నిగాదు.

నేను కోనసీమ వస్తే అతనికెలా తెల్సిపోద్దో మరి, నాకు ఫోన్ చేసి, 'పెసరట్టు పెనం మీద కాల్తుంది మీకోసం. చల్లారితే బాగోదు, బయల్దేరండి మరి,' అంటాడు.

*

ఆమధ్య సోదరుడు ఆదిత్య శేషారెడ్డిగారి కోసం కాకినాడొచ్చి ఆయన దింపిన హెలికాన్ క్లబ్‌లో దిగిన నాకు ఎప్పుడో నా చిన్నప్పుడు రాత్రి నేను తిన్న ఆ తూటి గుంట అవతల రాజుల ఆడోళ్ల హోటల్ గుర్తొచ్చింది.

లంచ్‌కి బయటికెళ్తున్నానని జెప్పి బయల్దేరిన నేను పిఠాపురం, గొల్లప్రోలు, కత్తిపూడి జంక్షన్ దాటి అన్నవరం వచ్చేను.

ఆ గుడిమెట్ల మీదే మా గురువు కె. విశ్వనాథ్‌గారు శంకరాభరణం తీసిన ఆనాటి రోజులు గుర్తుకొచ్చినియ్యి. ఎంత రుచి ఆ దేవుడి ప్రసాదం. ఆ శంకరాభరణం రోజుల్లో 'ఫాన్సుం' అనొచ్చిన ప్రతివోణ్ణి ఓ ప్రసాదం పొట్లం పట్రమ్మనేవోరు చంద్రమోహన్‌గారు.

నా నల్లసుశీల కథలో, 'నీకిష్టమైన స్వీటేంటి,' అని సుశీల అడిగితే, 'అన్నవరం ప్రసాదం,' అంటాడా హరి బాబు. నిజమే. అన్నవరం ప్రసాదానికి మించిన స్వీటు ఇంకోటి లేదు నా దృష్టిలో.

ఆ దేవుడికంటే ముందు ఆ ప్రసాదాన్నే తల్చు కుంటూ ముందుకెళ్లిన నేను ఆ తేటగుంట వచ్చేను.

ఊళ్లోకెళ్లకండా రోడ్డు పక్కనే చూసుకుంటూ, నేనెక్కిన కారు అద్దాలు దించి చూస్తున్నాను.

ఒకటి రెండు హోటళ్లున్నాయిగానీ ఆ రాజుల ఆడోళ్ల హోటలెక్కడా కనపడ్డంలేదు.

'ఇదిగాదు పని'... అనుకుంటూ కారు దిగేసి రోడ్డుకి ఎడంపక్క ఆ చివర్నుంచి ఈ చివరిదాకా వెతుక్కుంటూ వెళ్తా వస్తున్నాను.



*సఖినేటిపల్లి హోటేలు సూరిబాబు*

వెనక్కొస్తున్నాను.

ముందుకెళ్తన్నాను.

అప్పుడే చేలోంచి దమ్ము జేసొచ్చిన మహేంద్రా ట్రాక్టరు డ్రైవరు నన్ను జూస్తా, “ఏంటి వెతుకుతున్నారు?” అన్నాడు.

నేనతనికేసి చూసేను... ఆ ట్రాక్టర్‌కి డ్రైవర్ కాదు ఓనర్లాగే ఉన్నాడు. ఏభై అయిదేళ్లు దాటుంటది వయసు.

“ఏంటండీ వెతుక్కుంటన్నారు???... ఎవరు కావాలి మీకు??” అన్నాడు మళ్లీ.

‘‘ఈ రోడ్డు పక్కని రాజుల ఆడోళ్ల హోటలుండేది...” అనేటప్పటికి అలాగుండిపోయినతని ముఖం అదోలా గయిపోయింది. ఎటో చూస్తా వుండిపోయిన తను... “ఎప్పటి మాట అడుగుతున్నారు మీరు... ఇప్పుడాళ్లెవరూ లేరు... చెట్టుకీ పుట్టకీ ఎటెటో చెల్లాచెదురైపోయేరు,” అని సణుక్కుంటా, ఆ ట్రాక్టరు నడుపుకుంటా వెళ్లిపోయేడు.

అతని మాటలకి చాలాసేపలాగుండిపోయిన నేను... మరి ఆడోళ్లు ఎక్కడికెళ్లిపోయుంటారు? ఏవైపోయుంటారు?

అందరికంటే ముఖ్యంగా ఆవేళ రాత్రి ఆ డబ్బులు తీసుకున్న ఆ రెండు బంగారపు గాజుల చేతుల ఆ మనిషి ఏవైపోయుంటది?... ఇప్పుడెక్కడుండుంటది? చాలా ఏళ్లయిపోయిందిగదా... ఈపాటికెళ్లి పోయుంటదేమో ఈ భూమ్మీంచి...???

మనసంతా అదోలాగయిపోతుంది. తల్చుకుంటుంటేనే ఏదో హోరు... ఏదో బాధ... కదల బుద్ధెయ్యక చీకటి పడేదాకా అక్కడే ఉండిపోయేను.



### తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు - 2025

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) తెలుగు భాష సంరక్షణ, పరివ్యాప్తి కోసం కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి బాల సాహిత్యాన్ని ప్రోత్సహించడం కోసం **పదేళ్ల లోపు పిల్లల కోసం తెలుగులో బొమ్మల కథల పుస్తకాలు – 2025**కి రచనలు ఆహ్వానిస్తోంది.

**పుస్తకం:** పుస్తకం (1/4 క్రౌన్ సైజు, 18×24 సెం.మీ.) ఇన్నర్ టైటిల్, ఇంప్రింట్ పేజీతో సహా 24 పేజీలు (పోర్ట్రేట్ లేదా ల్యాండ్‌స్కేప్‌లో) ఉండాలి, అదనంగా కవర్ పేజీలు ఉంటాయి.

**కథాంశం:** ఒక్కొక్క పేజీలో 10–12 వాక్యాలకు మించి ఉండకూడదు. కథ చదవటానికి సరదాగా, హాయిగా ఉండాలి; తమాషాగా అనిపించాలి. తల్లిదండ్రులు లేదా అన్న, అక్క చిన్న పిల్లలకు చదివి వినిపించేలా కూడా పుస్తకం ఉండవచ్చు. నీతి కథలు, జానపద కథలు, జంతువుల కథలు కాకుండా సమకాలీన వాతావరణం, అంశాలతో కథ ఉండాలి. పిల్లలలో పుస్తకాలు చదివే అలవాటును పెంపొందించేలా పుస్తకం ఉండాలి.

రచనతో పాటు కథ తమ సొంతమని, ఇంతకు ముందు ఏ రూపంగానూ ప్రచురితం కాలేదన్న హామీ పత్రాన్ని జత చేయాలి. కలం పేరు ఉపయోగించే వాళ్లు అసలు పేరుతో హామీ పత్రాన్ని ఇవ్వాలి.

కథ, బొమ్మలు ఒకరే రాయ, గీయవచ్చు. లేదా కథ రాసేవాళ్లు, బొమ్మ వేసేవాళ్లు ఒక బృందంగా పని చెయ్యవచ్చు. కథ మాత్రమే రాయగలిగి, బొమ్మలు వేసేవాళ్లు తెలియని వాళ్ల విషయంలో, ఆ కథ ఎంపికైతే బొమ్మలు వేయించే బాధ్యత మేం చేపడతాం.

**ప్రక్రియ:** ఇది 2 దశలలో ఉంటుంది :

**దశ–1:** మొత్తం కథ, నమూనా బొమ్మలు మాకు 2025 మార్చి 31 లోపల అందచెయ్యాలి. ఈ దశలో ఎంపికైన కథలు రెండవ దశలోకి వెళతాయి.

**దశ–2:** ఈ దశకి సుమారు 5 కథా అంశాలను ఎంపిక చేస్తాం. ఒక పుస్తకానికి కథ రాసిన వారికి, బొమ్మలు వేసిన వారికి పదిహేను వేల రూపాయల చొప్పున పారితోషికం ఇస్తాం. ఒకవేళ ఆశించిన స్థాయిలో రచనలు రాకపోతే 5 కంటే తక్కువ కథలను ఎంపిక చేస్తాం. 2025 మే 31 లోపల బొమ్మలతో పూర్తి చేసి, ముద్రణకు సిద్ధంగా ఉన్న పుస్తకాన్ని అందజేయాలి. ఈ పుస్తకాలన్నింటినీ తానా – మంచి పుస్తకం కలిసి 2025 జులై నాటికి ప్రచురిస్తాం. కథ, బొమ్మలపై కాపీరైటు ఆయా రచయితలు, చిత్రకారులకే ఉంటాయి.

**మరిన్ని వివరాలకు : కె. సురేష్ – 99638 62926 & వాసిరెడ్డి నవీన్ – 98493 10560** సంప్రదించండి.

* నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ స్టేట్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

Email: info@manchipustakam.in

| | | | |
|---|---|---|---|
| **నిరంజన్ శృంగవరపు** | **కన్నెగంటి చంద్ర** | **జంపాల చౌదరి** | **కె. సురేష్** |
| తానా అధ్యక్షులు | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | మంచి పుస్తకం |



వివేక్ లంకమల పేరుతో కథలు రాసే లోమాటి వివేకానందరెడ్డి కడప జిల్లా బద్వేలు తాలూకాలో జన్మించారు. దాదాపు ఇరవై కథలు రాసారు. నల్లమల అడవిలో భాగమైన లంకమలలో ట్రెక్కింగ్ అనుభవాలను 'లంకమల దారుల్లో' పేరుతో ట్రావెలాగ్‌గా రాసారు. వలపటెద్దు కథా సంపుటి ప్రచురించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నారు. హైదరాబాద్‌లో నివాసం.

# నల్ల మెగం



కథ

✻ వివేక్ లంకమల

పొద్దు మూడు జాములు గడిచింది. ఆకాశంలో చుక్కలు మిణుకు మిణుకుమంటున్నాయి.

జొన్నచేను మధ్యన మంచెపైన పడుకోనున్నాడు అతడు. గాలి వీచినప్పుడల్లా తలలు రాసుకుంటున్న పాల కంకుల సవ్వడి తప్ప అంతా నిశ్శబ్దం.

నిశ్శబ్దాన్ని చెడగొడుతూ పరపర నములుతున్న చప్పుడు. కేకేసి, కళ్లు తెరవకుండా అలానే పడుకున్నాడు.

మళ్లీ అదే శబ్దం. కళ్లు తెరిచి చుట్టూ చూశాడు.

పరిసరాలు చీకట్లలో మగ్గుతున్నాయి. హీనపక్ష అమావాస్య చంద్రుడు పడమటి కొండల్లోకి దిగిపోవడానికి సిద్ధంగా ఉన్నాడు.

వస్తున్న శబ్దాన్నిబట్టి తన పొలంగాదు పక్క పొలంలో అని అర్థమైంది. తన పొలంలోకి రాకుండా అలికిడి చెయ్యడానికన్నట్టు 'ధూత్...' అని గెట్టిగా కేకేశాడు.

అరిచిన కొద్దిసేపు ఆగి, మళ్లీ మొదలైంది.

దుప్పులైతే కేకేసీ వెయ్యగానే పరిగెత్తిపోయిండేవి. అదిలించినా బెదరకుండా ఉందంటే అడవి పందే అయ్యుంటది. లేచి అదిలిద్దామా అనుకున్నాడుగానీ, 'ఎలాగూ వదిలేసిన పొలం, తింటే తిననీలే,' అనుకుని బద్ధకంగా కళ్లు మూసుకున్నాడు. నిద్రపట్టలేదు.

అతడి బాధ అతడిది, ఎక్కడ అది తన పైరును నాశనం చేస్తుందోనని. పక్కరైతు పొలంలో తిరుగాడినంత కాలమూ పొలానికి కాపలా వచ్చే అవసరమే పడలేదు ఇతనికి. ఆ పొలంతోపాటు నిత్యం దీన్ని ఒక కంట కని పెట్టుకుని ఉండేవాడు.

'అయినా వానికంటే కాలం తీరి ఉరేసుకుని సచ్చి పోయిండనుకో ఈళ్లకేమైందీ? ఆడికీ మొత్తుకోని సెప్పినా, మనకెందుకురా రాజకీయాలు అని. సెప్తే యినే వాడెవుడు. సేతులారా సేసుకున్నెరు. ఇప్పుడు సూడు ఇళ్లు వాకిలి పొలం పైరు ఆఖరికి ఊరే వొదిలిపెట్టి పోవాల్సొచ్చింది,' గొనుక్కుంటూ తలాపున పెట్టుకున్న బ్యాటరీ లైట్ చేతికి తీసుకుని శబ్దం వస్తున్న వైపు వేశాడు.

మంచెకు ఇరవై బారల దూరంలో మూడడుగుల ఎత్తున్న నల్లటి దేహం. బలిష్టంగా ఉంది. అయిదారు అంగుళాల పొడవు కలిగిన కోరలు వంపు తిరిగున్నాయి. వెలుతురు నేరుగా పడటంతో మెరుస్తున్నాయి దాని కళ్లు.

అడవి పందులను వేటాడిన అనుభవం స్వయంగా లేకపోయినా అడవి పందుల గురించి, వాటి వేట గురించి చిన్నప్పట్నుంచీ వింటూనే ఉన్నాడుగానీ అడవి పంది మొహంలో ఇంత పొగరు చూడటం ఇదే తొలిసారి.

లైట్ ఫోకస్ కళ్లల్లో నుంచి పక్కకు పోకుండా వేస్తూ వికృతంగా అరిచాడు. అరిస్తే అరిచావ్ పో అన్నట్టు కదల కుండా నిలబడిందది. పిట్టల్ని అదిలించడానికి మంచె మీద పెట్టుకున్న మట్టిపెళ్ల తీసి బలంగా విసిరాడు. దున్నపోతు మింద వాన కురిసినట్టు కదలనైనా కదల్లేదు.

ఈసారి మట్టిపెళ్లను వడిసెలలో పెట్టి, గిరిగిరగిరా తిప్పి వదిలాడు. జొన్న కర్రలను విరగ్గొడుతూ వెళ్లి ఠపీమని తగిలింది. దాని ఒంటిని తగలగానే మట్టిపెళ్ల పగిలి పొడి పొడిగా రాలింది. అయినా చెమకలేదు అది.

ఏం చెయ్యనూ అర్థంకాలేదు అతడికి.

వచ్చింది, తిన్నంత తిని పోనీలే అనుకోడానికి మనసు రాలేదు. అలాగని దిగి తరమడానికి ధైర్యం చాలలేదు. దాన్నే చూస్తూ మంచె మీద నిలబడ్డాడు. పది నిమిషాలు గడిచాయి. అతడు కదిలితే చూద్దామన్నట్టు మొండికేసుకోనుందది.

మంచెకు ఆనించి ఉన్న వెదురు కర్రను చేతిలోకి తీసుకుని, మంచెకేసి కొడుతూ బెదరగొట్టేలాగా అరిచాడు. ఆ శబ్దానికి బెదిరి ఒక అడుగు పక్కకేసిందది. అదే అదనుగా గొంతు మరింత పెంచుతూ మంచె దిగాడు.

అది జొన్న చేలో ఒక వైపు కదిలింది. గట్టు మీద నడుస్తూ దాన్ని బెదరగొట్టడానికి ముందుకు కదిలాడు. చేను చివరివరకూ వెళ్లినట్టే వెళ్లి గుర్ర్ గుర్ర్ మంటూ అతడి వైపు తిరిగింది.

ఒళ్లు జలదరించింది ఒక్కసారిగా. ఒంటిమీది వెంట్రుకలన్నీ నిక్కబొడుచుకున్నాయి అతడికి. లైటు అక్కడే విసిరేసి మంచె వైపు పరిగెత్తాడు.

పలపలమని జొన్నకర్రలు విరగదొక్కుతూ పంది అతడి వెంట పడింది.

లుంగీ కాళ్లకు తగులుకుని ఎక్కడో ఊడిపోయింది. పరుగు పరుగునొచ్చి మంచె ఎక్కాడు. ఒక్క క్షణం ఆలస్యమైనా కోరలు దించి కండలు కండలు చీల్చిండేది.

ఆ భయంతో మంచె ఎక్కిన తర్వాత కూడా గుండె పదురు తగ్గలేదు. ఒళ్లంతా వణికిపోతోంది.

అతడు మంచె ఎక్కగానే మంచె చుట్టూ తిరుగుతూ, కూసాలు ఊదుతూ కింద అల్లకల్లోలం చెయ్యబట్టింది పంది. అది తిరిగిన తిరగడానికి మంచె చుట్టూ రెండు బారల పైరంతా చదరమైంది.

గుంపునుంచి దూరంగా తిరిగే ఒంటిరిగాళ్ల పొగరు గురించి విన్నాడు కానీ ప్రత్యక్ష చూడటం, ఎదుర్కోవడం ఇదే తొలిసారి.

మంచె చుట్టూ తిరగడం, పరుగు పరుగున వచ్చి ఏదోక కూసాన్ని ఊదడం. అది ఉగ్రంగా తగిలినప్పుడల్లా పటపటమని ఊగుతోంది మంచె. ఇంకెక్కువసేపు తట్టుకో లేదు అనిపించింది. చుట్టూ చూశాడు అగ్గిపెట్టె కనిపిం చింది.

అడవి జంతువులు నిప్పుకు భయపడతాయని తెలుసు. పుల్ల గీసి దాని మీదకు విసిరాడు. కిందకు వెళ్లే లోపు ఆరిపోయిందది. ఇంకొకటి గీసి విసిరాడు. అదీ అంతే. ఇతని చర్యలేం పట్టనట్టు మంచెను కూలదోసే ప్రయత్నాల్లో ఉందది.

మంట పెద్దదైతే తప్ప గాలికి నిలబడదనిపించింది. టవల్ వడిసెలకు చుట్టి దానికి అగ్గిపుల్ల వెలిగించాడు. చిన్నగా మొదలైన మంట గుప్పున లేచింది.

ఆ మంటను చూసి ఆగింది అడవి పంది. అది గమనించాడు అతడు. దాన్ని మరింత బెదరగొట్టేలా మంట ఆరిపోకుండా గుండ్రంగా తిప్పాడు. దాని మీదకు వేస్తున్నట్టు ముందుకు విసరగానే బెదురుకుని వెనక్కి తిరిగింది.

అదే అదనుగా గెట్టిగెట్టిగా అరుస్తూ దాని వెంట పడ్డాడు.

జొన్న చేను దాటి బీడు పొలాల్లోకి పరిగెత్తిందది. అక్కన్నుంచి రాళ్లమిట్టకు. ముళ్లపొదలు, రాళ్లు, కంప ఇబ్బంది పెడుతున్నా మొండిగా అనుసరించాడు. ఎక్కువ భయపెడితే ఇంకోసారి రాకుండా ఉంటుందనే ఆలోచన అతనిది.

అర్ధ కిలోమీటర్ పోయిన తర్వాత దానిమ్మ తోటలకు వేసిన కంచె ఎదురొచ్చింది. దాని వారగా పరిగెత్తి, పరిగెత్తి చివరికి ఒకచోట ఆగింది.

పరిగెత్తే వేగంలో మంట ఎప్పుడో ఆరిపోయింది. నిప్పు కూడా గాలికి ఎప్పుడెప్పుడు ఆరిపోదామా అన్న ట్టుంది. అదే జరిగితే...! ఆ ఆలోచన రాగానే గుండె భయం భయంగా కొట్టుకోవడం తెలుస్తోంది అతనికి.

మూడు వైపులా దూరడానికి సందు లేని కంచె, ఇంకోవైపు నిప్పు. ఎటు పోవడానికి అర్థం కాలేదు పందికి. తెగించడమే మిగిలుంది దానికి. అదే జరిగింది.

చేతిలోకి చూసుకున్నాడు. నిప్పు ఆరిపోయి పొగ వస్తోంది. పరిగెడుతూ వెళ్లి కంచె ఎక్కబోయాడు. జిల్లుమని షాక్ కొట్టింది సోలార్ కంచె.

దానికి దొరికితే ప్రాణం మిగలదు అని అర్థమైంది. వెనక్కి పరిగెత్తాడు. పంది వెంటబడింది.

భయపెట్టి తరుముతున్నప్పుడు గమనించలేదుగానీ తనే ప్రాణభయంతో పరిగెడుతుంటే పరిసరాలు భయం కరంగా కనిపిస్తున్నాయి. చీకటిలో రాయి రప్ప, పొదలు, చెట్లు భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి.

వెనక్కి చూస్తూ పరిగెత్తడంలో ముందు ఏమున్నదో గ్రహించలేదు అతడు. తీరా కాలు గాల్లో తేలాక గమ నించాడు తను ఒక నీళ్లు లేని పాడు బావిలో పడబోతున్నా అని. ఆ స్పృహ రాగానే బావిలోకి ఒంగి ఉన్న వేప కొమ్మ లను ఒడిసి పట్టుకున్నాడు. అతని బరువును చెట్టు కొమ్మలు పూర్తిగా ఆపలేదుగానీ వేగాన్ని మాత్రం తగ్గించ గలిగాయి. ఆగకుండా నేరుగా పడింటే ఏ రాయో తగిలి తల పగిలి ఉండేది.

అతన్నే అనుసరిస్తూ వేగంగా ఉరికొచ్చిన పంది నియంత్రణ కోల్పోయి దరిని కొట్టుకుని బావిలో పడింది. దరికి పేర్చిన రాళ్లు, మెట్లు రెండు ఊడి దానిమీదే పడ్డాయి.

పంది వెనకాలే అతడు కూడా పడ్డాడు.

ఆ అలికిడికి చెట్లమీద నిద్రపోతున్న గోజీతలు, పగిడికంటెలు, బెల్లాయిలు, తీతువు పిట్టలు ఒకదానికొకటి

అందుకుని భయంతో అరవడం మొదలుపెట్టాయి. అన్ని రకాల గొంతులు కలగలిసిన శబ్దం భయంకరంగా అనిపించింది అతనికి.

తల పైకెత్తి చూడలేని శరీర నిర్మాణం వల్ల పందులకు లోతట్టు ప్రాంతాలంటే కొంత భయం. అందుకే వీలైనంత వరకూ కొండ పాదపంచుల్లోనూ, మైదాన అడవుల్లోనూ సంచరిస్తుంటాయి. అలాంటిది చీకటివేళ బావిలో పడటం దాని ఆందోళన మరింత పెంచింది.

పడీ పడగానే బావిలో దిక్కు తెలియక అతడి మీదకు ముట్టె విసిరింది అడవి పంది. వాడిగా ఒంపు తిరిగున్న కోర అతని తొడలోకి దిగబడింది. అంతెత్తు మనిషీ దాని కోర మీద పైకి లేచి, కిందపడ్డాడు. తొడ చీలి రక్తం బయటికి చిమ్మింది ఒక్కసారిగా.

మళ్లీ మీదకు రాబోయింది. చెయ్యి అడ్డం పెట్టాడు. ఈసారి అరచేతిలో దిగబడింది. అప్పటికే కొమ్మలు పట్టుకుని జారడం వల్ల పచ్చి పుండులా మారిన అరచేతులను కోరలు మరింత గాయపరిచాయి. నొప్పిని భరించలేక చావు భయంతో అరిచాడు. బావి మొత్తం ధ్వని పలికింది.

దానికి ఎదురు నిలబడి పోరడటం అసాధ్యం, ఇక్కడే ఉంటే ఎక్కువసేపు బతకివ్వదని అర్థమైంది అతనికి. అరచేతుల నొప్పిని పంటికింద అనిచిపెట్టుకుని బితుకు బితుకుమంటూ మెట్ల మీద నిలబడ్డాడు. పది నిమిషాల తర్వాత మెట్ల మీద అడుగు తీసి అడుగు వేస్తూ వెళ్లి మెట్ల మీదకు వెళ్లి కూర్చున్నాడు.

పైకెక్కే దగ్గర సీమతుమ్మ చెట్టు పూర్తిగా అల్లుకు పోయి ఉంది. కొమ్మల సందున దూరి వెళ్తే ఎక్కొచ్చుగానీ నొప్పులు ఓపిక లేకపోయింది. కింద రెండు మెట్లు ఊడి పడడంతో అడవి పంది మెట్ల మీదుగా పైకెక్కే మార్గం లేదని కొంచెం ధైర్యం. తెల్లవారితే చూద్దామనుకుంటూ అక్కడే కూర్చున్నాడు.

అతను అందకపోయేసరికి గుర్రుపెట్టి, ముట్టెతో మట్టిని చిమ్ముతూ బావిలో అల్లకల్లోలం చేసింది. ఆక్రోశం పట్టలేనప్పుడు పరిగెడుతూ వచ్చి దరిని ఊదింది. రాళ్లు




ఊడి దానిమీదే పడతాయి. ఆ నొప్పిని భరించలేక మూలుగుతూ కొద్దిసేపు ఆగుతుంది. మళ్లీ అంతే.

తొడకు కారిన రక్తం పక్కులు కట్టింది. అరచేతులు ఇంకా సలుపుతూనే ఉన్నాయి.

పక్షులన్నీ చల్లబడ్డాయిగానీ గోజీతలు మాత్రం అప్పుడొకటి అప్పుడొకటి ఇంకా అరుస్తూనే ఉన్నాయి.

ముందునుంచీ తెలుసు, తన బలంతో దాన్ని ఎదుర్కోలేనని. అందుకే బింకాన్ని దాచిపెట్టి, అరిచి భయపెట్టాలని చూశాడు. భయపడలేదది. నిప్పుపట్ల దానికుండే బలహీనతను పసిగట్టి తరిమాడు. భయంతో ఇది పరిగెడు తుంటే మరింత వెంటబడ్డాడు. ఎటూ పోలేని స్థితిలో అది తిరగబడితే ప్రాణభయంతో వెనక్కి పరిగెత్తాడు. చంపడమో చావడమో రెండే మిగిలాయి ఇద్దరికీ.

అంతా రెప్పపాటు కాలంలో జరిగినట్టుగా అనిపిస్తోంది అతనికి.

ఇక్కడ్నించి ఎలా బయటపడాలో, తనను తరిమిన భయాన్ని ఎలా జయించాలో తెలియక అది ఆక్రోశంతో అల్లాడిపోతుంటే మెట్ల మీద కూర్చుని చూస్తున్నాడు.

బయటికి రావాలనే తన ప్రయత్నాలన్నీ విఫలమై, అతని ఎదురు దరికి ఆనుకుని నిలబడింది అడవి పంది.

❋

తొలి కోడి కూసింది.

ఒకరి నుంచి మరొకరికి విషయం ఊరంతా పాకింది. అందరూ వచ్చి చూశారు. మెట్లకు అడ్డంగా

పెరిగిన సీమతుమ్మ చెట్టు కంపను కొట్టి అతన్ని బయటికి తీసుకొచ్చారు.

రాత్రి జరిగిన సంఘటనంతా విని, "తింటే ఇట్టాంటి పొగరుబట్టిన పందిని తినాలి," కసిగా పళ్లు కొరికారు కొందరు. అయితే దాన్ని పైకి ఎలా తీసుకు రావాలనేది అందరి ముందున్న సమస్య.

పైనుంచి రాళ్లతో కొట్టారు. ఒంటికి తగిలినా చెమకడం లేదు అది. పెద్ద పెద్ద రాళ్లు విసిరారు. పెద్దగా ఇబ్బంది పడలేదు.

ఈటెలతో పొడవాలని చూస్తే పొడవు సరిపోలేదు. బడిసెలతో మోదాలని చూశారు. మెట్లమీద నిలబడి కొట్టడానికి వీలు లేకపోయింది.

వెదురుకట్టె చివరన మచ్చుకత్తి గుచ్చి నరకాలని చూశారు. లావుపాటి పంది చర్మంమీద పడి కత్తి ఎగురు తోంది తప్ప కంప గీరుకున్న మాత్రమైనా గాయం చెయ్య లేకుంది అది.

దాని చావు అది చస్తుందిలే అవి వదిలేసిపోబుద్ధి కాలేదు ఎవ్వరికీ. అలాగని బావిలోకి దిగి, చంపడానికి ధైర్యం లేకపోయింది ఎవరికీ.

"బాయిలోకి కంప తోసి అగ్గి పెడ్తే ఆ మంటలో కాలి అదే సచ్చుది కదా," గుంపులో ఎవరో అన్నారు.

"మరీ ఎక్కువ కాల్తే తిన్డానికి పనికిరాకుండా కాలి బూడిదైపోతది," అని మరొకరు సమాధానమిచ్చారు.

"ఒకపని సేజ్జం, నాలుగైదడుగల ఎత్తుమాయిన కంప బేసి అగ్గి పెడ్దం, ఆ సెగకే అది సొగం సచ్చుద్ది. మరీ ఎక్కువ కాలేతట్టుంటే నీళ్లు పోసి మంట ఆర్పుదాం," అని నిర్ణయించారు.

దాని పొగరుతోపాటు, ఏమీ చెయ్యలేని దాని నిస్సహాయతను, ఆక్రోశాన్ని దగ్గరగా చూసిన అతనికి ఇదంతా నచ్చడంలేదు. 'పాణముండగా అగ్గిలో కాల్చి సంపడం పాపం,' అందామనుకున్నాడుగానీ అంత మందిలో నా మాట ఎవురికి పడుతుందని మౌనంగా ఉండిపోయాడు.

కొందరు కంప కొట్టి బావిలో పడదోస్తుంటే, మరి కొందరు ఊర్లోకి వెళ్లి బిందెలతో నీళ్లు తీసుకొచ్చారు.

అంతమంది జనాలు గుంపై, ఏం చేస్తున్నారో అర్థం గాక బావిలోపల గిరగిరా తిరుగుతోంది పంది.

అయిదడుగల ఎత్తున కంప బావిలోకి వేసి, పచ్చి కంప మండడానికని అక్కడక్కడా డీజిల్ చల్లి, అగ్గిపుల్ల ముట్టించారు. ఒక్కసారిగా గుప్పున లేచింది మంట.

మంట ఊహించని అడవి పంది ఉక్కిరిబిక్కిరైంది ఒక్కసారిగా. చూస్తు చూస్తుండగానే మంటల పెద్దగవు తున్నాయి. ఏం చెయ్యాలో దిక్కు తెలియక ప్రాణాలకు తెగించి, కంప కట్టెల మీద కాళ్లు పెట్టి మంటను చీల్చు కుంటూ మెట్ల మీదకు దుమికింది.

దాని ఒంటిమీద వెంట్రుకలన్నీ కాలిన కమురు వాసన గుప్పుమంది.

మెట్లమీద నిలబడి ఉన్న ఒకరిద్దరు జనాలను దరు లకు అణుస్తూ పైకెక్కి, ఎటుపడితే అటు చెల్లాచెదురుగా పరిగెత్తింది.

అది అలా పైకొస్తుందని ఊహించని జనాలు చేతిలో ఉన్న కత్తులు, బడిసెలు, ఈటెలు, గొడ్డల్లు తీసు కుని దాని వెంటబడ్డారు. అరుపులు, కేకలతో ఉద్రిక్తంగా మారాయి అక్కడి పరిసరాలన్నీ.

కొందరి ఆరాటం మాంసం కోసం, కొందరి జాగ్రత్త స్వీయరక్షణ కోసం. అందరి పంతమూ ఒకటే, అది నేల కొరిగితే చూడాలనే గుంపు మనస్తత్వం.

యుద్ధరంగంలో ఒంటరిగా చిక్కిన శత్రు దేశపు సైనికునిలాగా అయింది దాని పరిస్థితి. అది భయంతో పరిగెత్తేకొద్దీ మరింత రెచ్చిపోతున్నారు జనాలు.

రాళ్లతో, బడిసెలతో మోదారు, ఈటెలు పొడిచారు, కత్తులతో నరికారు, గొడ్డళ్లు విసిరారు. ఒళ్లంతా గాయాలే. చేతిలో ఏ ఆయుధమూ లేనివాళ్లు దూరంగా తమ జాగ్రత్తలో తాము ఉంటూనే అరిచి కేకలు వేశారు.

పులి పంజాలు, చిరుతలు, రేచుకుక్కల దాడులెన్నో దాటుకొచ్చిన ఒంటిరిగాడు మైదానంలో మనిషి గుంపు దాడికి నేలకొరిగాడు. ఎప్పుడైతే కిందపడిందో అందరూ చుట్టుముట్టారు ఒక్కసారిగా. చచ్చిపోయిందని తెలిసినా మళ్లీ మళ్లీ మోదారు. బయటికి కనిపించని కసి అందరి లోనూ.

చచ్చినదాన్ని ఎందుకలా మోదుతున్నారో అర్థం కాలేదు అతనికి. బయిటికి ఉబికొచ్చిన దాని కళ్లు చూడలేక తల పక్కకు తిప్పుకున్నాడు.

“పంది బలమైందేగానీ ఇంతమందికి యాడ ఆనబెడ్తదబ్బా,” అంటూ చుట్టూ చూశాడు ఒకడు. నలభై మందికి తక్కువ కాకుండా ఉంటారనిపించింది.

“సీలు ఎవురెవురికి కావాల్నో సెప్పండబ్బా కోసి భాగాలేసుకుందాం,” అన్నాడు.

‘నేను పంది సీలు మానేసి శానా యేళ్లైంది,’ అని ఒకడు, ‘ఇంట్లో వాళ్లు తినొద్దు అంటాంద్రు,’ అని ఒకడు, ‘మా ఇంట్లోకి రానీరు. నువ్వు సేసిపెట్టు రోంత కూర తింటా’ అని ఒకడు, ‘పంది ఇష్ణుమూర్తి అవుతారం. మనం తినగుడ్దంటనే,’ అని మరొకడు ఇలా ఎక్కడోళ్లు అక్కడ సర్దుకునిపోగా మాంసం కావాలన్నోళ్లు ఇరవైమంది మిగిలారు. అతడు మాత్రం మౌనంగా చూస్తున్నాడు.

ముందరి కాళ్లకు, వెనుక కాళ్లకు సీమతుమ్మ చెట్టు తడప కట్టి కాళ్లసందున పెద్ద బడిసె దూర్చారు. ముందొకరు వెనుకొకరు భుజానికేసుకుని ఊరి వైపు కదిలారు.

దాన్నిట్టా నరికినాం, అట్టా పొడిచినాం అనుకుంటూ వాళ్లల్లో వాళ్లు రకరకాలుగా మాట్లాడుకుంటుంటే, తలక్రిందులుగా వేలాడుతున్న పంది కళ్లు అతన్ని మరింత ఇబ్బందిపెట్టాయి.

అవే చూపులే మళ్లీ మళ్లీ.

*

అమ్మాయిది పెద్ద కులం. అబ్బాయిది కొంచెం తక్కువ. ఇద్దరూ ఇష్టపడ్డారు. ఇంట్లో చెప్తే ఒప్పుకుంటారనే నమ్మకం కుదరక కాలేజీకని వెళ్లి అటునుంచటే లేచి పొయ్యారు.

‘వాడు ఊర్లో అడుగుపెడ్తే సంపుతాం,’ అని అమ్మాయి తరపువాళ్లు, ‘మావాడు మెతక. ఆయమ్మే వాన్ని లేపకపొయింట,’దని అబ్బాయివాళ్లు అనడంతో మాటా మాట పెరిగి రెండు కులాల గొడవగా మారింది. పోలీసులు జోక్యం చేసుకుని సర్దిచెప్పారు.

వెళ్లిపొయినోళ్లు తిరిగి ఊర్లో అడుగుపెట్టలేదు కానీ పుండు మీద కారం చల్లడానికన్నట్టు పంచాయితీ ఎన్నికలొచ్చాయి.

అమ్మాయి తరపు కులాన్ని బలపరుస్తూ అధికార పార్టీ, అబ్బాయి కులాన్ని బలపరుస్తూ ప్రతిపక్ష పార్టీ. పంచాయితీ మొత్తం రెండు వర్గాలుగా చీలిపోయాయి. గెలుపు ముఖ్యమైంది.



"అవును వాళ్లు లేచిపోయి పెళ్లి చేసుకున్నారు. అది ఆ రెండు కుటుంబాల విషయం. వాళ్లు వాళ్లు చూసుకుంటారు. దాన్ని కులానికి, ఊరికి ఆపాదించి అవి తప్ప మనూర్లో ఇంకే సమస్యలు లేనట్టు ఎందుకింత రంపు సేచ్చాండారు.

"మనూరికి సరైన రోడ్డు, పిలోళ్లు చదువుకోవడానికి బడి లేదు, చెరువులో నీళ్లు లేవు. ఏ సమస్య వచ్చినా నేను తీరుచ్చా అని అని ఎమ్మెల్యే మాటిచ్చాడు. గెలిచింది మొదలు కనీసం ఇటువైపు కూడా చూడలేదు. మనం పోతే ఎవరు నువ్వన్నట్టు చూస్తారు. జనాల తరపున మాట్లాడాల్సిన ప్రతిపక్ష పార్టీ వాళ్లు మాకేం సంబంధం అన్నట్టు ఉంటారు. మళ్లీ వాళ్లనే మనం ఎన్నుకోవడం కరెక్ట్ కాదు," అంటూ ఒకడు గొంతెత్తాడు.

రెండు వర్గాల దగ్గరికి వెళ్లి, "ఈ రాజకీయాలు వదిలిపెట్టండి మనం మన ఊరికోసం నిలబడదాం," అని అడిగాడు. నాయకులే కాదు జనాలు కూడా పట్టించుకోలేదు.

కొంతమంది, "రాజకీయాలంటే పిల్ల చేష్టలు కాదు. నీకేం తెలియదు నువ్వు గమ్మునుండు," అని కసురుకున్నారు.

తిరిగి తిరిగి విసుగొచ్చి తానే పోటీ చెయ్యాలని నిర్ణయించుకున్నాడు. ఎన్నికలు దగ్గరపడేకొద్దీ ప్రతి ఓటూ విలువైనదే అని గ్రహించి, 'మన కులం పరువు పోతది వాళ్లముందు తలెత్తుకోలేము,' అని కులం సాకు చూపి ఒప్పించడానికి ప్రయత్నించారు. వినలేదు. డబ్బులిస్తామన్నారు. లొంగలేదు. స్నేహితులతో, దాయాదులతో ఆఖరికి అమ్మానాన్నలతో కూడా చెప్పించారు. అయినా ఒప్పుకోలేదు.

ఎన్నికల్లో ఏజెంట్లుగా కూర్చోవడానికి ఎవ్వరూ రాకపోతే ఒక్కడే కూర్చున్నాడు. ఎన్నికలు పూర్తయ్యాయి.

సాయంత్రమే ఓట్ల లెక్కింపు. ఊరు మొత్తం రెండు వర్గాలుగా చీలిపొయ్యారు. అతడు కూడా ఎదురు చూస్తున్నాడు కులాలు, వర్గాలకతీతంగా తనకెన్ని ఓట్లు వచ్చింటాయని.

ఫలితాలు ప్రకటించారు. అమ్మాయి తరపువాళ్లు బలపరిచిన అభ్యర్థి రెండు ఓట్ల తేడాతో ఓడిపోయాడు.

గెలిచిన అబ్బాయి తరపువాళ్లు అరిచారు, కేకలు ఈలలు వేస్తూ సంబరాలు చేసుకున్నారు.

తల తీసేసినట్టు అయింది అమ్మాయి తరపు వాళ్లకు.

"ఆ ముండ నా కొడుకు పోటీ పెట్టకుండా ఉండుంటే ఆ ఏడు ఓట్లూ మనకే పడిండేవి," గుంపులో ఎవరో అన్నారు. అసలే ఓటమి, ఆపైన రెచ్చగొడుతున్న వైరి వర్గం.

ఆ కోపం, ఆక్రోశం, అసహనం అంతా ఆ ఒక్కడి మీదకు మరిలాయి. నేరుగా లోపలికి వెళ్లారు. ఎలక్షన్ ఆఫీసర్ దగ్గర సంతకం చేస్తున్నాడు అతడు. వచ్చీ రాగానే నోటికొచ్చిన బూతులు తిడుతూ చొక్కా పట్టుకుని ఈడ్చారు. పోలీసులు, ఎలక్షన్ ఆఫీసర్ చెప్పినా వినలేదు.

గుంపు తన విచక్షణ కోల్పోయింది.

వాడు వీడు ఏమీ లేదు. తలా ఒక చెయ్యి వేశారు. మొహం పగిలింది. చొక్కా చిరిగింది. ఒంటిమీద రక్తం అక్కడక్కడా.

ఓటమిని జీర్ణించుకోలేక వీళ్లు చేస్తున్న చేష్టలు అబ్బాయి తరపు వాళ్లల్లో పైశాచికానందాన్ని పెంచాయి. టపాసులు పేలుస్తూ, డ్రమ్ములు వాయించి డ్యాన్సులు చేస్తూ మరింత రెచ్చగొడుతున్నారు.

వాళ్లు రెచ్చగొట్టేకొద్దీ వీళ్ల దెబ్బలకు అతడి ఒళ్లు రంగు మారుతోంది.

"పొరపాటైంది తెలియక చేశాడు," అని అతడి తండ్రి అందరి కాళ్లావేళ్లా పడ్డాడు. ఎవ్వరికీ వినిపించలేదు. అడ్డమొచ్చిన తండ్రిని కూడా కొట్టారు.

అతడు మాత్రం ఒక్క మాటైనా అనలేదు. అందరి వైపూ చూస్తున్నాడు.

అర్ధరాత్రి ఊరు నిద్రపోతున్న వేళ అందరిముందు కొడుక్కు, తనకు జరిగిన అవమానం భరించలేని తండ్రి శరీరం కల్లంలో వేపచెట్టుకు ఊగులాడింది. ఉదయం చూసేసరికి కళ్లు పెద్దగా అయ్యాయి. నాలుక బయటికొచ్చింది.

ఊరి జనాలెవ్వరూ అటువైపు వెళ్లలేదు. లోపలి సానుభూతి బయటికి రావడానికి గుంపు మనస్తత్వం

వెనకడుగు వేసింది. తల్లి తరపు బంధువులతో కార్యం పూర్తిచేశాడు అతడు. పెద్దకర్మ రోజు మాత్రం దాయాదులు మొహం చూపించి వెళ్లారు. అంతా అప్రకటిత బహిష్కరణ.

కార్యక్రమం పూర్తి కాగానే తన తల్లిని తీసుకుని బయల్దేరాడు అతడు. వెళ్తూ వెళ్తూ అందరివైపు ఒక చూపు చూశాడు.

*

సరిగ్గా అదే చూపు ఇప్పుడు కూడా. మార్చి మార్చి కనిపిస్తున్నాయి. సూదుల్లా పొడుస్తున్నాయి.

మాంసం తినాలనిపించలేదు. అదే మాట వాళ్లకు చెప్పి, నేరుగా ఇంటికి వెళ్లాడు.

"పైరు పోతే పోయింది, కాయిలొద్దు ఏమొద్దు. ఏదన్నా జరిగినింటే ఎవురు ఆసాయ దిక్కు. అడివి పందితో మనిషి పోరాడలంటే అయితదా," గొనిగి గొనిగి, పొంతలో వేడినీళ్లు తోడింది భార్య.

కాలే కాలే నీళ్లు ఒంటిమీద పడగానే చురుక్కుమనింది. అరచేతిని, రక్తం పక్కులు కట్టిన తొడ గాయాన్ని జాగ్రత్తగా శుభ్రం చేసుకుని వచ్చాడు.

అప్పటికే పొద్దు బారెడెక్కింది. తిని, మంచం మీద నడుం వాల్చాడు. తెల్లవారుజామున్నించి నిద్రలేకపోవడం, పరిగెత్తి, పందితో పోరాడంవల్ల ఒళ్లు బాగా అలసి పోయింది. కళ్లు మూసుకుందామంటే అవే చూపులు మళ్లీ మళ్లీ గుర్తుకొస్తున్నాయి.

"రాత్తిరంతా పందితో పోరాడినోడు వానికి లేకుండా మనం తిన్డం బాగుండదు. వాని వాటా వానికి పంపేండి," అని పిల్లోడి చేత పంపిచ్చారు. కత్తిపీటతో చిన్న చిన్న ముక్కలుగా కోసి, పొయ్యి వెలిగించింది అతడి భార్య.

"సియ్యల్లో ఉప్పు కారెమేసి పొయ్యి మింద సెగన పెట్టినా ఒక్కరవ్వ సూచ్చాం దుబ్బా. సేనికాడికి పోయి రొంత గెడ్డి కోసుకోనొచ్చా," అని గంప చంకనేసుకుని వెళ్లిపోయిందామె.

కళ్లల్లో వెలుతురు పడకుండా చేతులు కళ్లకడ్డం పెట్టుకుని ఆలోచిస్తూ పడుకున్నాడు.

పొయ్యిమింద మాంసం కుతకుత ఉడుకుతోంది.

పందిని ఇంతలా హింసించి చంపుతున్నప్పుడు, అందరూ ఒక్కటై వాన్ని కొట్టి అవమానిస్తున్నప్పుడు, అతడి తండ్రి చనిపోతే కనీస సహానుభూతి చూపించనప్పుడూ తాను చేస్తున్నది తప్పు అని అతనికి తెలుసు. కానీ నోరు విప్పలేదు. కారణం ఆ గుంపులో తానూ ఒకడై ఉన్నాడు. గుంపు మనస్తత్వంలో తన విచక్షణ కోల్పోయాడు.

వీధిలో వెళ్తున్న వాళ్లు ఎవరో పొయ్యిమింద ఏదో మాడుతున్న వాసన గమనించి చెప్పారు. ఉలిక్కిపడి లేచాడు అతడు.

మూత తెరవగానే భరించలేని వాసన గుప్పుమంది ఒక్కసారిగా. ముక్కలన్నీ నల్లటి బొగ్గులయ్యాయి. ❀



# విషాద సాక్షాత్కారం

## అలిశెట్టి ప్రభాకర్

కన్నీళ్లని ఏ భాషలోకి అనువదించినా
విషాదం మూర్తీభవించిన స్త్రీయే
సాక్షాత్కరిస్తుంది

ఎక్కడ కన్నీటి తరంగాలుప్పొంగినా
అచేతనంగా
అలల చేతుల మీంచి రాలిపడిన
అభాగినే దర్శనమిస్తుంది

ఏ కన్నీటిచారికో
పిడిబాకై మెరిసిన ఉదంతం తప్ప
నిరంతరం కన్నీళ్లు ప్రవహిస్తూనే ఉన్నాయ్

నాలుగేళ్ల మృదుత్వం
'మానభంగం' శీర్షిక కింద
పడి చితికిన హృదయ శకలాల్నించీ
కళాశాల గోడలే కబంధహస్తాలై
కబళించిన విద్యార్థినుల జీవితాల్నించీ
కన్నీళ్లు ప్రవహిస్తూనే వున్నాయ్

అక్షరాన్ని వివస్త్రని గావించి
అమ్ముకునే
అశ్లీల సాహిత్యం నించీ
మోడుని
పుష్పాలతో అలంకరించే
'మోడల్' కళావిన్యాసాల్లోంచీ
విషసంస్కృతీ వేదికపై ప్రబలిన
అంతర్జాతీయ
అందాల పోటీ ప్రలోభాల్లోంచీ
స్త్రీ పురుషుడికి
శిరోధార్యమనే మోసపూరిత మాటల్నించీ
కన్నీళ్లు ప్రవహిస్తూనే వుంటాయ్

'కామాటిపురా' మరబొమ్మలో చేర్చబడిన
శిథిల జీవనదృశ్యాల్నించీ
కట్నం పేనిన, పేర్చిన
ఉరితాళ్లూ చితిమంటల్లోంచీ
జనసందోహాల్లో నిర్లజ్జగా



*అలిశెట్టి ప్రభాకర్ కరీంనగర్ జిల్లాలోని జగిత్యాలలో **12** జనవరి **1956**న జన్మించారు. మొదట ఆర్టిస్ట్‌గా ఎదిగారు. పత్రికలకు బొమ్మలు వేసేవారు. తరువాత జగిత్యాలలో సాహితీ మిత్రదీప్తి సంస్థ పరిచయంతో కవిత్వరంగంలోకి ప్రవేశించారు. **1974**లో ఆంధ్రసచిత్ర వారపత్రికలో వచ్చిన 'పరిష్కారం' వీరి మొదటి కవిత. ఎనిమిది కవిత్వ సంకలనాలు వెలువరించారు. ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'సిటీలైఫ్' పేరుతో రాసిన మినీ కవిత్వం ప్రాచుర్యం పొందింది. క్షయవ్యాధితో **12** జనవరి **1993**న హైదరాబాద్‌లో మరణించారు.*

థియేటర్ల నడుం చుట్టేసుకుని
పొడుగాటి 'క్యూ'ల చేతులు సాగినకొద్దీ
పొడసూపే
భారీ కలెక్షన్ల కృత్రిమ వక్షోజాల
ఉబ్బెత్తుల మీంచీ
కన్నీళ్లు ధారాపాతంగా ప్రవహిస్తూనే ఉంటాయ్

నాజీల అహం
నగ్నంగా స్త్రీలని ఊరేగించిన
ఊచకోత జ్ఞాపకాల్లోంచీ
నాగరికత బ్లూ ఫిల్మై
బుసకొట్టే కామకేళీ చిత్రాల్లోంచీ
కన్నీళ్లు ధారాపాతంగా ప్రవహించి
ఘనీభవించే వుంటాయ్
ఎంత అధునాతనంగా ఎదిగినా
అశ్రు బిందువు నించి
స్త్రీకింకా విముక్తి కలగలేదంటే
నిజంగా కన్నీరు సముద్రమై
నిజంగా కన్నీరు సముద్రమంత ఆవేశమై
ఉద్యమాల హోరెత్తితేగానీ
ఈ దోపిడీ దౌర్జన్యాల భూభాగాన్ని
ముంచెత్తలేదు




* ఎ. జగన్నాథశర్మ

# ఏయ్! ఎవరది?



వేసవిలో రాత్రి పదీ పదకొండు గంటల వరకూ మేలుకుని ఉండే అగ్రహారం, శీతాకాలంలో తొమ్మిది గంటలకే నిద్రపోతుంది. వానాకాలం అయితే రాత్రి ఎనిమిదింటికే జోగుతుంది. చీకటిపడి, అగ్రహారం నిద్రపోయేవేళ స్మశానంలో ముత్యాలమ్మ మేలు కుంటుంది. ఓ చేత్తో మువ్వల చేతికర్రా, మరోచేత్తో హరికేన్ లాంతరూ పట్టుకుని గుడిసెలోంచి బయట పడుతుంది. కాలికి అడ్డంపడిన పాములను కర్రతో పక్కలకు నెట్టి...

"పోండే పోండి! రాత్రయినా ఇంకా తిరుగుళ్లే?" అని కసరుతుంది.

స్మశానంలో ఉన్నది కాబట్టి ముత్యాలమ్మ దయ్యం అనుకునేరు, కాదు. అలాగని దేవత అను కున్నారా? అంతకంటే కాదు. మామూలు మనిషి. ఎనభై ఏళ్లుంటాయామెకు. కొంచెం నడుము వంగింది. మోకాలి నొప్పులు కూడా ఉన్నాయి.

నొప్పులున్నాయి సరే! స్మశానంలో ముత్యాలమ్మ ఏమిటి?

ఏమిటంటే... ముత్యాలమ్మకి ఓ కొడుకు ఉండే వాడు. పేరు నర్సిం. బాగానే చదివేవాడు. ఏమ యిందో ఏమో! ఇంటర్మీడియెట్ ఫెయిలయ్యాడు. ఫెయిలయిన తర్వాత వాడింటికి వెళ్లలేదు. నేరుగా శ్మశానానికి చేరుకున్నాడు. అక్కడి వేపచెట్టు కింద కూర్చున్నాడు. రాత్రి పదిగంటల తర్వాత, ఎదురుగా ఉన్న రైల్వేస్టేషన్‌కి వెళ్లాడు. అక్కడ ఎవరూలేరు. ప్లాట్‌ఫారమ్మీద చెట్లు కూడా మాగన్నుగా ఉన్నాయి. అదే సరైన సమయం అనుకున్నాడేమో! వస్తున్న గూడ్స్ రైలు కింద తలపెట్టి, ఆత్మహత్య చేసుకున్నాడు.

మొగుడు ఎప్పుడో పోయాడు. ఉన్న ఒక్కగా నొక్క కొడుకూ నర్సిం పోవడంతో శ్మశానానికి చేరు

కుంది ముత్యాలమ్మ. నర్సిం ఏ వేపచెట్టు కిందయితే కూర్చున్నాడో ఆ వేపచెట్టు కిందే గుడిసె వేసుకుంది. జీవిస్తూ ఉంది.

పగటిపూట ఆత్మహత్యలు ఎవరూ చేసుకోరు. ఒకవేళ చేసుకునేందుకు ప్రయత్నిస్తే, పగలుకదా, పుట్ట చూస్తుంది, పిట్ట చూస్తుంది. ఎవరో ఒకరు చూసి, వారిస్తారు. రాత్రి అయితే స్టేషన్‌లో ఎవరూ ఉండరు. వారించే అవకాశమూ లేదు. చచ్చిపోవాలనుకున్నవారు చచ్చిపోతారు. చచ్చిపోకూడదలా. రాత్రివేళ ఆత్మహత్య చేసుకునే అవకాశం ఎవరికీ ఈయరాదనుకున్నది ముత్యాలమ్మ. అందుకే ఇలా మువ్వల చేతికర్రా, హరికేన్ లాంతరూ పట్టుకుని బయల్దేరుతుంది.

పగలు రెండు పాసింజర్ బళ్లొస్తాయి. రాత్రి మూడు నాలుగు గూడ్స్ బళ్లొస్తాయి. పాసింజర్ బళ్లతో ప్రమాదం లేదు. ప్రమాదం అంతా గూడ్స్ బళ్లతోనే! అందుకే రాత్రివేళ ఒళ్లంతా కళ్లుచేసుకుని ప్లాట్‌ఫారాన్ని వెదుకుతుంది ముత్యాలమ్మ. ఎవరు కనిపించినా 'ఏయ్! ఎవరది?' అని కేక పెడుతుంది. గోల చేస్తుంది. ఆమెకు తోడు నాలుగైదు కుక్కలు కూడా అదే పనిచేస్తాయి. ముత్యాలమ్మకు వంత పాడతాయి.

"పొద్దున పాసింజర్ బండికోసం చూస్తున్నాం," అన్నా, వాళ్లు ప్రయాణికులు అనేందుకు సాక్ష్యంగా వారి దగ్గర బ్యాగులూ, బెడ్డింగ్‌లూ ఉన్నా ఒప్పుకోదు ముత్యాలమ్మ.

"పొద్దున ఏడుగంటలకొచ్చే బండికోసం ఈ రాత్రంతా ఇక్కడెందుకు? ఎళ్లండెళ్లండి," అంటుంది. ఉండనీయదక్కడ. ఒకవేళ ప్రయాణికులు ఎదురు తిరిగితే వారిమీదికి కుక్కలను ఉసిగొలుపుతుంది.

మోకాళ్ల నొప్పులయినా, నడవలేని పరిస్థితిలో ఉన్నా, ప్లాట్‌ఫారానికి అటు అరకిలోమీటరూ, ఇటు అరకిలోమీటరు వరకూ నడుస్తుంది. అనుమానంగా ఎవరైనా సంచరిస్తే గోలే!

"ఏయ్! ఎవరది?"

ముత్యాలమ్మ కేకకి, మనుషులే కాదు, జంతువులు కూడా మూత్రవిసర్జన చేసుకోవాల్సిందే! పరుగుదీయాల్సిందే!

తెల్లారేవరకూ ముత్యాలమ్మ అటూ ఇటూ అలా తిరుగుతూనే ఉంటుంది. కనురెప్ప పడనీయదు. వచ్చీపోయే గూడ్స్ రైళ్లకి వీడ్కోలు చెబుతూ చేతు లూపుతూనే ఉంటుంది. తెల్లగా తెల్లారితే గుడిసెకి వెళ్లి, నిద్రపోతుంది. మధ్యాహ్నం ఏ రెండుకో, మూడుకో లేచి, ఇంత గంజి కాచుకుని తాగుతుంది. తాగి కొడుకును తలచుకుంటూ కూర్చుంటుంది. ఏడుస్తుంది. ఎక్కిళ్లు పడుతుంది. చుట్టుపక్కల పొలాల్లోనివారు వచ్చి 'ఊరుకో ముత్తేలూ! ఊరుకో!' అంటే ఊరుకుంటుంది. వాళ్లిచ్చే దోసెడు బియ్యమూ, కాయగూరలూ తీసుకుని, చేతులు జోడించి, నమస్కరిస్తుంది.

రోజులు గడిపేస్తోందలా.

ఒకరోజు ఏమయింది అంటే... రాత్రి పన్నెండు గంటలవేళ నలుగురు ప్లాట్‌ఫారం మీద, చీకటిలో తచ్చాడడం గమనించింది ముత్యాలమ్మ. వారిని దొంగలు అని గ్రహించింది. 'ఏయ్! ఎవరది?' అంటూ గోల చేసింది.

"నోర్ముయ్ ముసలిముండా!" హెచ్చరించారు దొంగలు. వినలేదు ముత్యాలమ్మ. వారి మీద కుక్కలను ఉసిగొలిపింది. రాళ్లతో కొట్టి కుక్కలను తరిమారు దొంగలు. గోల చేస్తున్న ముత్యాలమ్మ నోరు నొక్కారు. వస్తున్న గూడ్స్ రైలు కింద ముత్యాలమ్మను తోసేసి, చేతులు దులుపుకుని, పట్టాలు దాటి, పొలాల మీదుగా పారిపోయారు.

తెల్లారింది.

అగ్రహారం మునిపల్ ఛైర్మన్‌గారింట దొంగలు పడ్డారన్న వార్త గుప్పుమంది. ఆ వార్తతోపాటు ముత్యాలమ్మ ఆత్మహత్య చేసుకున్నదన్న వార్త కూడా పాక్కింది. విభ్రాంతికి గురయింది అగ్రహారం.

ఆత్మహత్య చేసుకున్నవారు దయ్యాలవుతారట!

ముత్యాలమ్మ దయ్యం అయిందట! రాత్రి పదకొండు తర్వాత ప్లాట్‌ఫారంమీద ఎవరు తచ్చాడినా నేటికీ 'ఏయ్! ఎవరది?' అంటూ అరుస్తోందనీ, ఆ అరుపుకి కుక్కలు వంతపాడుతున్నాయనీ చెబుతున్నారంతా. విన్నవారు ఉన్నారని కూడా అంటున్నారు. నిజమా?!

# తానా నవలల పోటీ - 2025

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017 నుంచి తానా తిరిగి నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎన్నికైన ***శప్తభూమి, నీల, ఒంటరి, కొండపొలం, మున్నీటి గీతలు, అర్ధనారి*** నవలలు సాహితీలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. శప్తభూమి నవలకు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం లభించింది. కొండపొలం నవల సినిమాగా రూపొందింది. మున్నీటి గీతలు నవల త్వరలో అరేబియన్ కడలి పేరిట వెబ్ సిరీస్‌గా రాబోతోంది. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్దతకు ఈ పోటీల వల్ల సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా, 2025 జులై 3, 4, 5 తేదీలలో డిట్రాయిట్‌లో జరగనున్న 24వ తానా మహాసభల సందర్భంగా మరొకసారి తానా నవలల పోటీని ప్రకటిస్తోంది. తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎన్నిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు వీలైనంతవరకూ డిటిపి చేసినవి పంపాలి. చదవడానికి అనువుగా ఉన్న చేతిరాత నవలలు మాత్రమే పరిశీలించబడతాయి.
- డిటిపి చేసిన నవలలను **tana.novel.2025@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పైనే ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్ర న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా బహుమతి మొత్తాన్ని తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎన్నికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 15 ఏప్రిల్ 2025**

---


*రచనలు పోస్టులో పంపవలసిన చిరునామా*

**అక్షర క్రియేటర్స్, ఎజి–2,**
**'ఎ' బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్–500029.**

*ఇతర వివరాలకు సంప్రదించండి*

**ఫోన్స్: 98493 10560**
**99496 56668**
**Email: tana.novel.2025@gmail.com**

**నిరంజన్ శృంగవరపు**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు



జలపతి & శ్రీ అట్లూరి

# టాలీవుడ్‌లో బాలీవుడ్ ప్రతినాయకులు

*బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కు హీరోయిన్లు రావడం సహజం. అనాదిగా వస్తున్న ఆచారం కూడా. అయితే ఈసారి కాస్త విభిన్నంగా హీరోయిన్లతో పాటు హిందీ నటులు కూడా టాలీవుడ్‌కు తరలి వస్తున్నారు. ఒకప్పుడు బ్లాక్ బస్టర్స్ హిట్లు ఇచ్చిన హీరోలు, రొమాంటిక్ హీరో ఇమేజ్ తెచ్చుకున్న నటులు సైతం తెలుగులో విలన్ పాత్రలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. తెలుగు సినిమా పాన్ ఇండియా స్థాయికి చేరడం, అదే టైమ్‌లో బాలీవుడ్‌లో మార్కెట్ పడిపోవడంతో ఈ నటులంతా ఇలా విలన్ పాత్రలతో ప్రత్యక్షమయ్యారు.*

ఇక్కడ మరో కారణం కూడా ఉంది.

ఇప్పుడు టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అనే సరిహద్దుల్లేవ్. కంటెంట్ కొత్తగా ఉందనిపిస్తే చాలు భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులు సినిమాలు చూసేందుకు ఎగబడుతున్నారు. ఇక నటులు సైతం గిరి గీసుకుని ఉండట్లేదు. ఇలాంటి పాత్రలే చేస్తాను, ఫలానా సినిమాలు చేస్తానంటూ బెట్టు చేయడం లేదు. రోల్‌కు ప్రాధాన్యం ఉందనిపిస్తే చాలు, అది ప్రతినాయకుడి పాత్ర అయినా సై అంటున్నారు. ఒక సినిమాకు హీరో క్యారెక్టర్ సగం బలమైతే... మరో సగం బలం ప్రతినాయకుడే. హీరోను ఎలివేట్ చేయాలన్నా, గొప్పోడ్ని చేయాలన్నా ప్రతినాయకుడు బలంగా ఉండాల్సిందే. అందుకే ఉత్తరాదిన క్రేజ్ ఉన్న నటుల్ని తెలుగు చిత్రపరిశ్రమలో ప్రతినాయకులుగా తీసుకుంటున్నారు.



అలా టాలీవుడ్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న నటుడు సైఫ్ అలీఖాన్. ఆదిపురుష్ సినిమాతో విలన్‌గా టాలీవుడ్‌కు పరిచయమయ్యాడు ఈ బాలీవుడ్ హీరో. ఉత్తరాదిన ఒకప్పుడు రొమాంటిక్ హీరో ఇమేజ్ తెచ్చుకున్న ఈ నటుడు, తననుతాను మార్చుకున్నాడు. మంచి కథలు దొరికితే విలన్‌గా నటించడానికి కూడా ఆసక్తి చూపిస్తున్నాడు. ఆదిపురుష్‌లో రావణాసురుడిగా కనిపించిన సైఫ్, దేవర పార్ట్-1లో కూడా ప్రతినాయకుడి పాత్ర పోషించాడు. ఎన్టీఆర్ హీరోగా నటించిన ఆ సినిమా అంత పెద్ద విజయం సాధించిందంటే, అందులో సైఫ్ పాత్రను కొట్టిపారేయలేం. టాలీవుడ్‌లో పెద్ద సినిమా ప్లానింగ్‌లో ఉందంటే, విలన్‌గా సైఫ్ పేరునే ముందుగా పరిశీలిస్తున్నారు.

టాలీవుడ్‌లో ఇప్పుడిప్పుడే పాతుకుపోతున్న మరో బాలీవుడ్ నటుడు బాబీ దియోల్. ఈ నటుడికి పరిచయం అక్కర్లేదు. ధర్మేంద్ర వారసుడిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన బాబీదియోల్, కెరీర్ స్టార్టింగ్‌లో మంచి విజయాలు అందుకున్నాడు. ఆ తర్వాత హీరోగా అతడి ప్రాభవం తగ్గింది. ఒకానొక టైమ్‌లో ఏదో ఒక పాత్ర దొరికితే చాలనుకునే దశకు చేరుకున్నాడు. గంటలకొద్దీ కొంత మంది దర్శక, నిర్మాతల ఆఫీసుల దగ్గర పడిగాపులు కాశానంటూ తనే స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. ఇలాంటి నటుడికి యానిమల్ సినిమాతో అదృష్టం పట్టింది.. సందీప్‌రెడ్డి వంగ దర్శకత్వంలో రణబీర్‌కపూర్ హీరోగా నటించిన ఈ సినిమాలో విలన్‌గా కనిపించాడు బాబీ దియోల్. సినిమాలో రణబీర్‌కు ఎంత పేరొచ్చిందో, బాబీ దియోల్‌కు కూడా అంతే పేరొచ్చింది. ఈ ఒక్క సినిమాతో అతడి దశ తిరిగింది. ప్రస్తుతం హిందీ సినిమాలతో పాటు తెలుగు సినిమాలు కూడా చేస్తున్నాడు. తాజాగా డాకు మహారాజ్ సినిమాలో విలన్‌గా నటించాడు. ఆ సినిమాలో కూడా బాబీకి మంచి పేరొచ్చింది. ప్రస్తుతం పవన్‌కల్యాణ్ హీరోగా హరిహర వీరమల్లు సినిమాలో నటిస్తున్నాడు. జ్యోతికృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఔరంగజేబు పాత్రలో కనిపించబోతున్నాడు బాబీ.



హిందీలో ఒకప్పుడు ముద్దుల హీరోగా పేరు తెచ్చుకున్న ఇమ్రాన్ హష్మీ కూడా మెల్లమెల్లగా టాలీవుడ్ వైపు అడుగులేస్తున్నాడు. మర్డర్, గ్యాంగ్‌స్టర్, ముంబయి సాగ, ఒన్స్ అపాన్ ఏ టైమ్ ఇన్ ముంబయి వంటి పలు విజయవంతమైన సినిమాల్లో హీరోగా నటించిన ఇమ్రాన్, తెలుగులో ప్రస్తుతం రెండు సినిమాలు చేస్తున్నాడు. పవన్ కల్యామ్ హీరోగా సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ ఫిలిం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దీనికి *ఓజీ* అనే టైటిల్ పెట్టారు. ఈ సినిమాలో పవన్‌కల్యాణ్‌కు ప్రతినాయకుడి పాత్రలో ఇమ్రాన్ హష్మి కనించబోతున్నాడు. డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వీలైనంత త్వరగా ఈ సినిమా పూర్తిచేసి, ఈ ఏడాదిలోనే రిలీజ్ చేయాలని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. మరోవైపు అడివి శేష్ నటిస్తున్న *గూఢచారి 2* చిత్రంలోనూ ఇమ్రాన్ హష్మి ప్రతినాయకుడిగా కనిపించబోతున్నాడు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో బాలీవుడ్ నటి వామికా గబ్బి హీరోయిన్‌గా నటిస్తోంది. గతేడాది అక్టోబర్‌లో *గూఢచారి 2* కోసం ఓ యాక్షన్ సీక్వెన్స్ చేస్తుండగా, ఇమ్రాన్ గాయపడ్డాడు. వెంటనే కోలుకొని తిరిగి షూటింగ్‌లో జాయిన్ అయ్యాడు. *ఓజీ* సినిమా హిట్ అయితే తెలుగులో విలన్ పాత్రల కోసం సైఫ్ అలీఖాన్‌కు గట్టిపోటీగా నిలుస్తాడు ఇమ్రాన్ హష్మీ.

సంజయ్‌దత్... ప్రస్తుతం ఇండియాలో సంజయ్ దత్ అంటే విలన్... విలన్ అంటే సంజయ్‌దత్. ఆ స్థాయి

లో పేరు తెచ్చుకున్నాడు సంజూభాయ్. ఇప్పటికే కేజీఎఫ్–*2* సినిమాతో మెప్పించిన ఈ నటుడు, తెలుగులో డబుల్ ఇస్మార్ట్ సినిమాలో ఫుల్ లెంగ్త్ విలన్‌గా నటించాడు. ఇప్పుడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న ది రాజాసాబ్ సినిమాలో కూడా ప్రతినాయకుడిగా కనిపించబోతున్నారు. బాలీవుడ్‌లో సంజయ్‌దత్ అంటే ఓ బ్రాండ్. లెక్కలేనన్ని హిట్స్ ఉన్నాయి ఆయన ఖాతాలో. అప్పుడెప్పుడో వచ్చిన సాజన్ నుంచి మొదలుపెడితే, మున్నాభాయ్ ఫ్రాంచైజీ వరకు అన్నీ విజయాలే. అలాంటి నటుడు సడెన్‌గా విలన్‌గా మారిపోయాడు. విజయ్ హీరోగా నటించిన *లియో* సినిమాలో కరడుగట్టిన మాఫియా లీడర్‌గా కనిపించాడు. ఇప్పుడిప్పుడే తెలుగులో బిజీ అవుతున్నారు. రాజాసాబ్‌తో పాటు సాయిదుర్గతేజ్ హీరోగా నటిస్తున్న *సంబరాల ఏటిగట్టు* సినిమాలో కూడా సంజయ్‌దత్ ఉన్నాడనే ప్రచారం నడుస్తోంది.

కునాల్‌కపూర్ పేరు ప్రస్తుతం తెలుగులో పెద్దగా వినిపించడం లేదు. కానీ *విశ్వంభర* సినిమా విడుదలైన తర్వాత చిరంజీవి తర్వాత ఎక్కువగా పేరు తెచ్చుకునేది ఇతగాడే. స్వయంగా విశ్వంభర యూనిట్ చెబుతున్న మాటిది. మెగాస్టార్ హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెర కెక్కుతున్న ఈ సినిమాలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాడట కునాల్‌కపూర్. నిజానికి ఇది ఇతడి తెలుగు డెబ్యూ కాదు. దాదాపు ఆరేళ్ల కిందటొచ్చిన *దేవదాసు* సినిమాలోనే ఇతడు నటించాడు. నాగార్జున,





నాని హీరోలుగా నటించిన ఆ సినిమాలో కునాల్ కూడా ఉన్నాడు. మళ్లీ ఇన్నేళ్లకు విశ్వంభరలో కనిపించబో తున్నాడు.

అర్జున్ రాంపాల్ కూడా టాలీవుడ్‌లో అడుగు పెట్టాడు. *భగవంత్ కేసరి*లో ఇతడి లుక్, యాక్షన్‌కు మంచి పేరొచ్చింది. నిజానికి అర్జున్ రాంపాల్ తొలి తెలుగు సినిమా ఇది కాదు. ముందుగా అతడ్ని హరిహర వీరమల్లు సినిమా కోసం తీసుకున్నారు. కానీ ప్రాజెక్టు ఆలస్యమౌతుండడంతో, కాల్షీట్లు ఎడ్జెస్ట్ చేయలేక పవన్ కల్యాణ్ ప్రాజెక్ట్ నుంచి అర్జున్ రాంపాల్ తప్పుకున్నాడు. ఆ తర్వాత *భగవంత్ కేసరి*లో నటించాడు. అలా అర్జున్ రాంపాల్ తొలి తెలుగు సినిమా *భగవంత్ కేసరి* అయింది.

సొహైల్‌ఖాన్ కూడా అడపాదడపా సినిమాలు చేస్తున్నాడు. అయితే ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకో లేకపోయాడు. ఈసారి మాత్రం క్రేజ్ గ్యారెంటీ అంటు న్నాడు ఈ నటుడు. స్క్రీన్ పై నందమూరి కల్యాణ్‌రామ్‌తో ఢీ అంటే ఢీ అంటున్నాడు. కల్యాణ్‌రామ్ హీరోగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో అర్జున్ సన్నాఫ్ వైజయంతి అనే సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే.

పూర్తిస్థాయి యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో సోహైల్‌ఖాన్ విలన్‌గా కనిపించబోతున్నాడు. చాన్నాళ్ల తర్వాత మరో సారి తెలుగుతెరపైకొచ్చిన ఈ నటుడు, అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమాతో టాలీవుడ్‌లో పాతుకుపోతా నంటున్నాడు. విజయశాంతి కీలక పాత్ర పోషించిన ఈ సినిమాలో సయీ మంజ్రేకర్ హీరోయిన్‌గా నటించగా, శ్రీకాంత్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు.

హిందీలో విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్న నవాజుద్దీన్ సిద్దిఖీ కూడా టాలీవుడ్‌లో అడుగుపెట్టాడు. వెంకటేష్ హీరోగా నటించిన సైంధవ్ సినిమా, ఈయన మొదటి తెలుగు సినిమా.

విక్టరీ వెంకటేష్‌కి ఇది 75వ సినిమా. ఇలాంటి ల్యాండ్ మార్క్ మూవీతో టాలీవుడ్‌కు పరిచయమవ్వడం తన అదృష్టం అంటున్నాడు సిద్దిఖీ. శైలేష్ కొలను దర్శకత్వంలో నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై వెంకట్ బోయినపల్లి నిర్మాణంలో తెరకెక్కిన ఈ సినిమాలో, నవాజుద్దీన్ సిద్దిఖీ పాత్ర అందర్నీ మెప్పించింది. సినిమా విజయవంతమైనట్టయితే, ఆయన పాత్ర మరింతమందికి చేరువై ఉండేది. తొలి తెలుగు సినిమానే అయినప్పటికీ, తనే సొంతంగా డబ్బింగ్ చెప్పుకున్నారు నవాజుద్దీన్. “నేను ఎప్పుడూ విలన్, హీరో పాత్ర అని చూడలేదు. పాత్ర ఆసక్తికరంగా ఉందా లేదా అనేదే ముఖ్యం. కొన్నిసార్లు పాజిటివ్ రోల్స్ కంటే నెగిటివ్ రోల్స్‌లో పర్ఫార్మ్ చేసే అవకాశం ఎక్కువగా వుంటుంది. సైంధవ్‌లో నాకు అలాంటి పాత్ర దొరికింది,” అంటారు నవాజుద్దీన్.




మరో బాలీవుడ్ నటుడు దివ్యేందు కూడా టాలీవుడ్‌లో అడుగుపెట్టాడు. బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న సినిమాలో ఇతడు విలన్‌గా కనిపించబోతున్నాడనే ప్రచారం నడుస్తోంది. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట్ సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్‌లో ఆల్రెడీ దివ్యేందు జాయిన్ అయ్యాడు. ప్యార్ కా పంచనామా, టాయిలెట్, ఓల్డ్ కపుల్ లాంటి మంచి హిందీ సినిమాల్లో నటించాడు దివ్యేందు. అయితే వీటి కంటే ముఖ్యంగా మీర్జాపూర్ సిరీస్ ఇతడికి మంచి పేరు తీసుకొచ్చింది. సాల్ట్ సిటీ, ది రైల్వే మేన్ వంటి వెబ్ సిరీస్‌లు కూడా ఇతడికి గుర్తింపు తెచ్చిపెట్టాయి.

బాలీవుడ్ నటుడు వివేక్ ఒబరాయ్ టాలీవుడ్‌లో అడుగుపెట్టి చాన్నాళ్లయింది. రక్తచరిత్ర పార్ట్-1, రక్తచరిత్ర పార్ట్-2లో కనిపించిన ఈ నటుడు, రామ్‌చరణ్ హీరోగా నటించిన వినయ విధేయ రామ సినిమాలో తిరుగులేని ప్రతినాయకుడిగా మెప్పించాడు. టాలీవుడ్‌లో మరిన్ని మంచి ఆఫర్ల కోసం ఎదురుచూస్తున్నాడు. మరో బాలీవుడ్ హీరో డినో మారియో కూడా విలన్‌గా మారిపోయాడు. 1999 నుంచి కెరీర్ కొనసాగిస్తున్న ఈ నటుడు, అఖిల్ హీరోగా నటించిన ఏజెంట్ సినిమాలో పవర్‌ఫుల్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించాడు. ధర్మ ది గాడ్ అనే పాత్రకు పూర్తి న్యాయం చేశాడు. సినిమా ఆడకపోవడంతో డినో పాత్రకు ఆశించిన స్థాయిలో గుర్తింపురాలేదు.

గోపీచంద్ హీరోగా నటించిన ఒక్కడున్నాడు సినిమాలో మహేష్ మంజ్రేకర్ విలన్‌గా నటించాడు. ఇక జాకీష్రాఫ్ కూడా పలు తెలుగు సినిమాల్లో ప్రతినాయకుడిగా కనిపించాడు. అంతెందుకు, తమన్న బాయ్ ఫ్రెండ్ విజయ్‌వర్మ కూడా నాని సినిమాలో విలన్‌గా మెప్పించాడు. ఇలా చెప్పుకుంటూపోతే టాలీవుడ్‌లో విలన్ పాత్రలు పోషించిన బాలీవుడ్ నటులు చాలామంది కనిపిస్తారు. ❀

# IFFCO Kisan Special Economic Zone at Nellore in Andhra Pradesh

A golden opportunity for Investors and Entrepreneurs to setup a Service / Manufacturing facilities in an Industrial Park with Plug and Play Facilities

- Spread over 2,776.23 Acres [about 1,125 Hectares (Ha)].
- Placed at a strategically suitable, logistically convenient location in South India.




- Special focus on Agriculture / Food related industries apart from all other categories of Industries.
- Availability of small as well as large parcels of land.
- Ready and assured availability of Land, Power, Water, Office Space, in a secure environment with 27 km Boundary Wall.
- Attractive incentives from Govt. of A.P and Government of India.
- About IFFCO Kisan SEZ (IKSEZ):
  - A wholly owned subsidiary of globally reputed 'Indian Farmers Fertiliser Cooperative Limited (IFFCO) which is promoted by about 36000 cooperative societies.
  - IFFCO is a globally acclaimed cooperative and largest Producer & Supplier of Fertilisers in India and well known for innovative initiatives including Nano-Fertilisers.
  - IKSEZ is an innovative diversification to promote industries, economic growth, employment and development.


Office Building


Pump House at Kanigiri Reservoir


Pumps for 10 MGD Water Supply




Boundary Wall


Conference Room

## Logistical Advantage of IKSEZ

**Air**

- Chennai - 190 km (3.5 Hrs by Road)
- Tirupati - 140 km (2.5 Hrs by Road)
- Vijayawada - 250 km (4.0 Hrs by Road)
- Upcoming Airport of Nellore coming up very close to site

**Sea**

- Krishnapatnam Port - 50 km
- Chennai Port - 200 km

**Road**:

- Six lane major National Highway (NH-16) connecting Chennai to Kolkata passes through the site – NH frontage of 8.2 km.

**Rail**:

- Grand Trunk (Chennai to Kolkata) twin lines adjacent to site.

**Contact Email: ceooffice@iffcosez.in, Mobile: +91 9652993599**
**Address: IFFCO Kisan SEZ Limited, Racharlapadu, Kodavalur Mandal, SPSR**

# Unveiling The Box Of Your Luxury Home

## SESHAIAH BELLAM
Realtor, DFW Area

SESHAIAH BELLAM



I am a realtor, and I work for REKonnection, LLC, Texas.
I can **assist/guide you in Buying/Selling single-family residential houses or leasing-related transactions in Texas**
(Anywhere in Texas including Dallas, Austin, and Houston areas).
I work full-time in Real estate so I can better take care of your needs on time. I can help you find your dream home or investment home. If you are a Buyer or Seller or want to invest your money in finding homes, or you would like to lease / rent your house, don't hesitate to contact me. For new homes only taking $500 and the rest will be given to the buyer.
If you have any questions, please feel free to reach out.
Thank you and you have a great day.

(602) 625-1999 | seshu.realtor@gmail.com | REKONNECTION LLC

**$500 Commission only for New Homes**